నవతెలంగాణ 2
సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట
ఆదివారం 12 ఫిబ్రవరి 2023



సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి



నవతెలంగాణ-కొండపాక

ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతి అని రైతు సమన్వయ సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ అన్నారు. కుకునూరుపల్లి మండల పరిధిలోని లకుడారం మెదనీపూర్ గ్రామాలకు చెందిన కోట శ్రీనివాస్‌కు రూ.1,25,000, తుమ్మ మహేష్‌కు రూ.1,00,000ల ఎల్‌ఓసిలను లబ్దిదారుల కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి నిలుస్తున్నారన్నారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ఎల్‌ఓసిల మంజూరుకి సహకరించిన మంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదనీపూర్ సర్పంచ్ దశరథం, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలు ఎండిపోతున్నాయ్..



నవతెలంగాణ-కొమురవెల్లి

కరెంటు లేక వరి పొలాలు ఎండిపోతున్నాయని సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల విద్యుత్ సబ్ స్టేషన్ ముందు శనివారం రైతులు ధర్నా నిర్వహించారు. గత వారం రోజులుగా విద్యుత్ సరఫరా సరిగా లేకపోవడంతో తమ పొలాలుఎండిపోతున్నాయని మండలంలోని పలు గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా, విద్యుత్ అధికారుల పనితీరు నిరసిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో ఏడు గంటల గంటలకన్నా ఎక్కువ రావడంలేదన్నారు. అది కూడా ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో ఎవరికీ తెలియడం లేదని తెలిపారు. కరెంటు సమస్య ఇలాగే కొనసాగితే పంటలు పూర్తిగా ఎండిపోయే ప్రమాదం ఉందని వెంటనే 24 గంటలు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదానికి గురైన నాయకుడికి ఎర్రోళ్ల శ్రీనివాస్ పరామర్శ



నవతెలంగాణ-న్యాల్‌కల్

రోడ్డు ప్రమాదానికి గురై కోలుకుంటున్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.భాస్కర్‌ను జహీరాబాద్‌లోని ఆయన స్వగృహంలో టీఎస్ ఎమ్ఎస్ఐడీసీ చైర్మెన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ తనయుడు తస్వీర్‌లు పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెల్సుకున్నారు. వైద్యం కోసం తమ వంతు సాయం అందిస్తామన్నారు. భగవంతుడి దీవెనలతో తొందరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప, నరసింహారెడ్డి, గౌ సొద్దిన్, షఫీయొద్దిన్, రఫీయోద్దీన్, కుతుబుద్దీన్, మాజిద్‌పటేల్, సంగమేష్ తదితరులున్నారు.

87వ త్రిమూర్తి శివ జయంతి వేడుకలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీలో ఉన్న ఓం శాంతి మెడిటేషన్ సెంటర్‌లో శనివారం 87వ త్రిమూర్తి శివజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నాగేష్ పాల్గొని జెండా ఎగురవేసి శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓం శాంతి సభ్యులు చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాలను కార్పొరేటర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓంశాంతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పండిట్లకు, పీఈటీలకు పదోన్నతులివ్వాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

పండిట్లకు, పీఈటీలకు పదోన్నతులు ఇవ్వాలని.. జీవో.317 బాధితులందరికీ న్యాయం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వై. జ్ఞాన మంజరి అన్నారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శనివారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు కె.అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జ్ఞానమంజరి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఈ షెడ్యూల్లో భాగంగానే భాషా పండితులు, పీఈటీలకు కూడా పదోన్నతులు కల్పించాలని కోరారు. ప్రభుత్వం అనుమతించిన ప్రైమరీ స్కూల్ హెచ్ఎం పోస్టులకు పదోన్నతులు ఇవ్వాలన్నారు. జీ.వో 317 ద్వారా స్థానికత కోల్పోయిన టీచర్లందరికీ న్యాయం చేస్తూ వారి వారి సొంత జిల్లాలకు వెళ్లడానికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సీఎంఓ ద్వారా అక్రమ బదిలీలు తీసుకున్న వారిని తిరిగి వెనకకు పంపించాలని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. అశోక్ ప్రధాన కార్యదర్శి బి. సాయిలు కోశాధికారి పి. శ్రీనివాసరావు, కార్యదర్శులు బి. ఏసప్ప, కే.కృష్ణమూర్తి, బి.సాయితేజ, బి.అరుణశ్రీ,ఎం. నరేష్, యం.శ్యామయ్య, వి.అనురాధ, నాయకులు విజయ్ కుమార్, కృష్ణమూర్తి, శ్యాం ప్రసాద్, కేశవరావు, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

దృష్టిలోప నివారణకే కంటి వెలుగు



నవతెలంగాణ -గజ్వేల్

దృష్టిలోప నివారణకే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకువచ్చిందని, ప్రజలు సద్వినియోగం చేసుకుంటున్నారని తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవీ రవీందర్ అన్నారు. నవతెలంగాణతో శనివారం ఆయన మాట్లాడుతూ.. మనకు తెలియకుండానే అనేక దృష్టి సమస్యలు మనలోని తలెత్తుతాయని అలాంటి వారికి తమ ఇంటి ముందుకే పరీక్షలుచేసుకునే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగును తీసుకువచ్చారన్నారు. కంటి సమస్యలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతో పాటు వారికి నాణ్యమైన చికిత్స అందిస్తూనే క్యాంపులోనే మందులు పంపిని చేయడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ఈ కంటి వెలుగును అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. పేద వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సరికొత్త పథకాలను అమలు చేస్తూ సంక్షేమనికి చిరునామాగా నిలుస్తున్న విషయాన్ని వారు స్పష్టంచేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా గొప్పగా ఆలోచన చేయడం సీఎం కేసీఆర్‌కే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం ఒక మంచి సంక ల్పంతో చేపట్టిన కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణా ప్రభుత్వం అన్ని రకాల వ్యాధులకు చికిత్సను అందుబాటులోకి తెస్తూనే వారి సంక్షేమం కోసం కార్పొరేట్ వైద్యం అందిస్తున్నదన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమలు తీసుకొస్తు ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ఆయన తెలిపారు.

కార్పొరేటర్లకు ఘనసన్మానం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం, భారతీ నగర్ కార్పొరేటర్లు పుష్పనగేష్, సింధు ఆదర్శ్‌రెడ్డిలు పదవీ బాధ్యతలు చేపట్టి రెండేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వారిని బీఆర్ ఎస్ నాయకులు, కార్యక ర్తలు, మహిళలు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ.. కోట్ల రూపాయ లతో తమ డివిజన్లో అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస ్తున్నావన్నారు. ప్రజలకు ఏ కష్టాలు వచ్చినా అధికారులతో కాలనీలలో పర్యటించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ప్రోటోన్స్ చైర్మన్ భూపాల్ రెడ్డి, ఎంపీలు ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యేలు మహిపాల్ రెడ్డి, గాంధీల సహకారంతో తమ డివిజన్లో ప్రజలకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు సక్రమంగా చేరే విధంగా అన్ని చర్యలు తీసుకుంట ున్నామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కార్పొరేటర్ల చేత కేకును కట్ చేసి సంబరాలు జరిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను అంచలంచలుగా నెరవేరుస్తున్నామన్నారు. ప్రజల ఆశీర్వ చనాలతో మరో మూడేండ్లు ఇలాగే విజయవంతంగా తమ పదవీకాలం పూర్తి చేస్తామన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలు మార్చుకోవాలి



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను లేబర్ కోడలుగా మార్చి కార్మికుల హక్కులను హరిస్తున్నదని సీఐ టీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. శనివారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన గజ్వేల్ పారిశ్రామిక ప్రాంత ఇండస్ట్రియల్ క్లస్టర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్‌ల వలన కార్మికుల ఉద్యోగ భద్రత, ఎనిమిది గంటల పని విధానం ప్రశ్నార్ధకమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లేబర్ కోడ్‌లు రద్దు చేసే వరకు కార్మికుల పోరాటం ఆగదన్నారు. అందులో భాగంగా ఏప్రిల్ 5వ తేదీ చలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ నిరసనలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని అన్ని పరిశ్రమల్లో ఈనెల కార్మికుల సమస్యలపై సర్వే చేసి ప్రణాళిక రూపొందించి సమస్యల పరిష్కారానికై మార్చి ఒకటో తేదీ రాష్ట్ర కార్మిక శాఖ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపడుతున్నామన్నారు. ఈ దీక్షలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని 73 షెడ్యూల్డ్ ఎంప్లాయ్ మెంట్ రంగాల జీఎ ల సవరణ చేసి ప్రతి కార్మికునికి కనీస వేతనం నెలకు రూ.26 వేలు వర్తింపజేయాలన్నారు. లేని పక్షంలో పోరాటాలు తప్పవని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, గజ్వేల్ డివిజన్ కన్వీనర్ ఎస్ రంగారెడ్డి, నాయకులు భూపతి యాదగిరి, పల్లె స్వామి, కార్మికులు పాల్గొన్నారు.

గురుకులాల్లో వేధింపులు?

- సిర్గాపూర్‌లో ఇంటర్ విద్యార్థిని మృతి
- ఆందోళన చేసినందుకు బంధువులపై అక్రమ కేసులు
- విద్యార్థినీ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- సమగ్ర విచారణకు ప్రజా సంఘాల డిమాండ్

ప్రిన్సిపల్, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఆందోళనలు

సిర్గాపూర్ గిరిజన గురుకుల విద్యా సంస్థలో ఇంటర్ చదివే విద్యార్థినీ లక్ష్మీ చావు వివాదస్పదంగా మారింది. గురుకుల సిబ్బంది వేధింపుల వల్లే విద్యార్థి ప్రాణాలు పోయాయని తల్లిదండ్రులు, బంధువులు, ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. లక్ష్మీ చావుకు కారణమైన వారిపై శిక్షించి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ కేవీపీఎస్, ఎస్ఎఫ్ఐ, ఎల్‌హెచ్‌పీ ఆందోళన చేస్తున్నాయి. పోలీసులు మాత్రం బిడ్డను కోల్పోయిన తల్లిదండ్రులపైనే కేసులు పెట్టి మరింత మానసిక వత్తిడికి గురి చేస్తున్నారు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సిర్గాపూర్ గిరిజన గురుకుల విద్యా సంస్థలో ఇంటర్ బైపీసీ ప్రథమ సంవత్సరం చదువుతోన్న రమావత్ లక్ష్మీ (16) ఈ నెల 3న హాస్టల్ భవనం నుంచి దూకింది. చికిత్స పొందుతూ 5 న మరణించింది. లక్ష్మీ ఆత్మహత్య చేసుకుందా..? లేక మరేమైనా జరిగిందా..? అనే విషయాలపై తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులకు అనుమానాలున్నాయి. విద్యార్థినీ రెండస్తుల భవనం నుంచి దూకడం వెనకాల ఏం జరిగిందనే విషయాల్ని నిగ్గు తేల్చేందుకు జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపించాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. లక్ష్మీ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లాలో ఆందోళనలు జరుగుతున్నాయి. కోహీర్ మండలంలోని పీచేరేగడికి చెందిన లక్ష్మీ పదో తరగతి వరకూ గురుకులాల్లోనే చదివింది. ఇంటర్ సిర్గాపూర్ గురుకులంలో చదుతుంది. భవనం నుంచి దూకి ఆత్మహత్య చేసుకుందని గురుకుల సిబ్బంది చెబుతోంది. అందుకు గల కారణంగా... ఆమె కొంత కాలంగా మరో విద్యార్థినితో చనువుగా ఉంటూ ప్రేమ లేఖ రాసినట్లుగా చెబుతున్నారు. అదే నిజమైతే సదరు విద్యార్థినీ ప్రవర్తన గురించి



తల్లిదండ్రులకు చెప్పాలి. మానసిక వైద్యులకు చూపించి కౌన్సిలింగ్ ఇప్పించాలి. ఉపాధ్యాయులు, సిబ్బంది సర్దిచెప్పి మార్పు వచ్చేలా చూడాలి. కానీ..! లేఖను విద్యార్థులందరి ముందు పెట్టి రచ్చ చేయడం, గురుకులంలో ఉన్న ఉపాధ్యాయులు, సిబ్బంది లక్ష్మీని మానసికంగా వేధింపులకు గురి చేయడం ఏమిటీ..? అందరి ముందు అవమానపర్చడం వల్లనే మనస్తాపానికి గురై విద్యార్థినీ భవనం నుంచి దూకి చనిపోయింది. ఒక విద్యార్థి ప్రవర్తనలో తేడా రావడం అనేది వారి వయసు, తన మానసిక పరిస్థితి కారణమై ఉంటుంది. వాటిని గమనించి కౌన్సిలింగ్ ద్వారా మార్చుకునేందుకు ప్రయత్నించాలి. ఆ బాధ్యత గురుకుల విద్యా సంస్థ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది పై ఉంది. ఇవేవీ పట్టనట్లుగా మానసిక పరిపక్వత చెందని విద్యార్థినినీ అందరి ముందు అవమానపర్చేలా ప్రవర్తించడం, వేధిందించడం, తిట్టడం వల్ల ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థినీ ప్రాణం తీసుకోవాల్సి వచిచందని గిరిజన, దళిత, విద్యార్థి, మహిళా సంఘాల ప్రతినిధులు, మానసిక నిపుణులు ప్రశ్నిస్తున్నారు.

గురుకులాల్లో విద్యార్థినీలను చూసుకునేందుకు పత్యేక మహిళా సిబ్బంది ఉంటారు. లక్ష్మీ గురించి జరుగుతున్న ప్రచారమే నిజమైతే మంచి చెడులు చూసుకునే మెడికల్ సిబ్బంది, పర్యవేక్షక సిబ్బంది ఏం చేసినట్లు..?

శాంత్రిభద్రతలు సరే.. లక్ష్మీ కుటుంబానికి న్యాయం చేయరా..?

శాంతిభద్రతల పేరిట తల్లిదండ్రులు, బంధువులపై కేసులు పెట్టడం తప్ప ఓ గిరిజన బిడ్డ చావుకు గల కారణాలేంటో నిగ్గు తేల్చి బాధ్యుల్ని శిక్షించే బాధ్యత పోలీసులపై లేదా..? అని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న తన బిడ్డ ఇంటర్ చదివే దశలోనే చనిపోవడం ఏ తల్లిదండ్రులకైనా కడుపుకోతే అవుతుంది. తమ బిడ్డ చావుకు కారణమైన వాళ్లపై చర్య తీసుకోవాలని తీవ్రవేదన మనోవేదనతో హాస్టల్ గేట్‌ను తెరిచేందుకు ప్రయత్నించారు. అక్కడ ఆస్తి, ప్రాణనష్టమేమీ జరగలేదు. అయినా 12 మంది గిరిజనులపై కేసులు పెట్టి మరింత మానసిక వేదనకు గురి చేయడం ఏమిటని కేవీపీఎస్, ఎల్‌హెచ్‌పీ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా వంటి ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

లక్ష్మీ కుటుంబానికి న్యాయం చేయాలి



లక్ష్మీ కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఒకరికి ఉద్యోగం ఇచ్చి తగిన న్యాయం చేయాలి. గురుకులాల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. లెటర్ పేరిట లక్ష్మీని వేధించిన సిబ్బంది చర్యలు తీసుకోవాలి. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి. గిరిజనులపై పెట్టిన కేసుల్ని ఎత్తివేయాలి. కేసులు పెట్టి బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోలనలు చేస్తాం.

-రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంగారెడ్డి

సమగ్ర విచారణ జరపాలి



లక్ష్మీ చావుపై సమగ్ర విచారణ జరపాలి. జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకోవాలి. లక్ష్మీని వేధించి చావుకు పురికొల్పిన బాధ్యుల్ని చట్టపరంగా శిక్షించాలి. గురుకులాల్లో విద్యార్థుల పట్ల జరుగుతున్న వైధింపుల్ని అరికట్టేందుకు గురుకుల సొసైటీ రాష్ట్ర అధికారులు చర్యలు తీసుకోవాలి. బిడ్డ చావుతో బాధపడుతున్న తల్లిదండ్రులు, బంధువులు తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తే వారిపై కేసులు పెట్టడం సరైంది కాదు. వెంటనే కేసులు ఎత్తివేయాలి. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. బాధ్యులైన సిబ్బందిని సస్పెండ్ చేసి కేసు పెట్టాలి. జిల్లా కలెక్టర్ స్పందించి సిర్గాపూర్ గురుకులంలో జరిగిన లక్ష్మీ చావుపై విచారణకు ఆదేశించాలి.కుటుంబానికి న్యాయం చేయాలి.

-అతిమెల మాణిక్, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

సంగారెడ్డి కలెక్టరేట్‌కు ఐఎస్‌ఓ గుర్తింపు

- గుడ్ గవర్నెన్స్, అడ్మినిస్ట్రేషన్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

గుడ్ గవర్నెన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ బాగుం డడంతో సంగారెడ్డి కలెక్టరేట్ క్యాలిటీ మేనేజ్‌మెంట్ స్టాండంర్స్‌కు ఐఎస్‌ఓ 9001 2015 సర్టిఫికెట్‌కు ఎంపికైంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అధికారులు, ఉద్యోగుల బాధ్యతలు, ప్రతి విభాగంలో రికార్డుల నిర్వహణ ప్రతి శాఖలో పనితీరు మూల్యాంకనం, స్టేటస్ రిపోర్టు, ప్రజల సమస్యల పిర్యాదుల స్వీకరణ, క్రమశిక్షణ, ఇంటర్నల్ ఆడిట్ మెకానిజం తదితర అంశాలపై ఐఎస్‌ఓ బృందం ఇటీవల కలెక్టరేట్‌లోని అన్ని శాఖలను తనిఖీ చేసింది. ఆయా పారామీటర్స్‌లో బాగున్నందున ఐఎస్‌ఓ 9001 2015 సర్టిఫికెట్‌కు ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఎన్విరాన్మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టంకు సంబంధించి ఐఎస్‌ఓ 14001 సర్టిఫికెట్‌కు కూడా ఎంపికైనట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో గ్రీనరీ నిర్వహణ, ఆర్గానిక్, అర్బల్ ప్లాంటేషన్, ఇంకుడు గుంతల నిర్వహణ, వేస్ట్‌మేనేజ్‌మెంట్ సక్రమంగా నిర్వహించడం, భూగర్భ జలాల పరోగతికి పనిచేయడం, ప్రతి చెట్టుకు దాని వయస్సు, ఉపయోగాలు ప్రదర్శించడం, పచ్చదనంపై



శిక్షణ, అవగనహనా తరగతులు, గాలి, భూమి, నీటి కాలుష్య పరీక్షలు చేయించడం తదితర అంశాలను ఐఎస్‌ఓ టీమ్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసింది. అందుకే ఐఎస్‌ఓ 14001 సర్టిఫికెట్‌కు ఎంపిక చేశారు. త్వరలో జిల్లా మంత్రి తన్నీరు హరీశ్‌రావు చేతుల మీదుగా ఐఎస్‌ఓకు సంబంధించిన సర్టిఫికెట్లను అధికారులు అందుకోనున్నారు. కలెక్టరేట్‌కు ఐఎస్‌ఓ గుర్తింపు రావడం పట్ల పలువురు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కే.వి నిర్మాణ పనులకు ఆటంకం కలిగించొద్దు

- అదనపు పాలనా అధికారి వీరారెడ్డి

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని మచ్నూరు గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న కేంద్రీయ విద్యాలయం నిర్మాణపు పనులకు ఆటంకం కలిగించొద్దని జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఆయన శనివారం నిర్మాణపు స్థలాన్ని పరిశీలిం చారు. గత కొంతకాలంగా మచ్నూర్‌కు చెందిన 30 మంది మహిళా సంఘల సభ్యులు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కేంద్రీయ విద్యాలయం స్థలంలో చెట్లను నాటి సంరక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ భూమి అయిన సర్వే నంబర్ 100లో 11.18 గుంటాల విస్తీర్ణాన్ని కేంద్రీయ విద్యాలయానికి ప్రభుత్వం కేటాయించింది. నిర్మాణం నేపథ్యంలో చెట్లను తొలగిస్తూ నిర్మాణాలను కొనసాగిస్తున్నారు. చెట్లను నరక వద్దని ఈ స్థలం గతంలో మహిళా సంఘాలకు కేటాయించారని వారు



ఆందోళన వ్యక్తం చేశారు. నిర్మాణ పనులకు ఆటంకం కలిగించొద్దని అదనపు పాలన అధికారి వీరారెడ్డి మహిళా సంఘాలకు విజ్ఞప్తి చేశారు. వారం రోజుల్లోపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోపక్క చుట్టుపక్కల ఉన్న రైతులు కొంత స్థలాన్ని కబ్జాకు గురి చేశారు. కాగా ఇదే స్థలం నుండి నిమ్జ్ దారికి కేటాయించారు.

వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలి



- జీ.ఓ 17తో ఆసరా పెన్షన్ల రద్దుకు ప్రభుత్వం కుట్ర
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఏం.అడివయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచాలని స్థలం ఉన్న వికలాంగులకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య డిమాండ్ చేశారు. జీ.ఓ 17తో ఆసరా పెన్షన్ల రద్దుకు ప్రభుత్వం కుట్ర చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంగారెడ్డి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం సంగారెడ్డి పట్టణంలోని సుందరయ్య భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 2014లో జీ.వో 17ను విడుదల చేసి ఇప్పుడు ఎందుకు అమలు చేస్తున్నారన్నారు. జీ.వో 17 అమలు వల్ల వికలాంగుల పెన్షన్ల రద్దుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. 2011లో రూ.300 పెన్షన్ పెంచిన కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఎందుకు పెంచడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రూ.10వేలకు పెంచాలని రాష్ట్ర వ్యాప్త ఉద్యమ చేస్తామన్నారు.

వికలాంగుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు ఎందుకు కేటాయించలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక చట్టాలకు బడ్జెట్లో నిధులు ఎందుకు ఇవ్వలేదన్నారు. ఖాళీ స్థలం ఉన్న వికలాంగులకు ప్రభుత్వమే ఉచితంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలని కోరారు. దరఖాస్తు చేసిన వారికి పరికరాలు రుణాలు వివాహ ప్రోత్సాహం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మాణిక్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు అన్యాయం చేస్తున్నాయన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందన్నారు. కులం, మతం ప్రాంతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ వారికి అమ్మివేయదనికి ఎందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రయివేటు రంగంలో సైతం వికలాంగులకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు వికలాంగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయమ్మ, జిల్లా అధ్యక్షులు టి.గోపాల్, కార్యదర్శి ఎం. బస్వరాజు, మాజీ జిల్లా కార్యదర్శి జి.శ్రీశైలం, జిల్లా నాయకులు జయలక్ష్మి, రామదేవి, సుధాకర్, సంగమేశర్, కిష్టయ్య మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌పై దేశద్రోహం కేసు పెట్టాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

సోషల్ మీడియా వేదికగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌పై అనుచితంగా మాట్లాడిన మనువాద మతోన్మాది హమారా ప్రసాద్ పై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద, దేశద్రోహం కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్‌లో దళిత సామాజిక సంఘాల ఆధ్వర్యంలో పిటిషన్ ఇచ్చారు. అనంతరం కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్, న్యాయవాదులు దర్శన్, రామారావు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు దుర్గేష్, టీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వేణు,భీమ్ ఆర్మీ అధ్యక్షులు కల్వనూరి శేఖర్, భీమ్ సేన అధ్యక్షులు పోతరాజు పవన్,స్వేరో రాజు, బహుజన సేన అధ్యక్షులు అనిల్, ఎస్ఎస్డి ఉపాధ్యక్షులు బస్వరాజ్, బహుజన యుద్ధనౌక అధ్యక్షులు సుంచు ప్రవీణ్ కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్ మాట్లాడుతూ.. దుర్మార్గమైన కులదురహంకారంతో చేసిన ఈ దారుణమైన వ్యాఖ్యలు మరొకరు మాట్లాడకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత పాపులారిటీని పెంచుకోవడం కోసం రాజ్యాంగ నిర్మాత పైనే ఇష్టారీతిన మాట్లాడటం దేశ ప్రతిష్టకే అవమానకరమన్నారు.



హమారా ప్రసాద్‌ను అరెస్ట్ చేయడమే కాదు కఠినంగా శింక్షించాలన్నారు. ప్రజల మధ్య కుల,మత విద్వేషాలను రెచ్చగొడుతూ వాటికి దేశ నాయకులను ఉపయోగి ంచుకునే ఇలాంటి ఉన్మాదులను కఠినంగా శిక్షించాలన్నారు. గాంధీని చంపిన గాడ్సే వారసుడిగా ప్రకటించుకోవడం తన మత ఉన్మాదాన్ని తెలియజే స్తోందన్నారు. ఇది జాతికి జరిగిన అవమాణంగా పరిగనిం చాలని సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని జాతీయ నాయకు లను కించపరిచే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. దళిత సంఘాల నాయకులు పట్టిగల మోహన్, భానుతేజ, సాగర్, అమృత్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య సీబీఎస్ హైస్కూల్‌లో 'ఉన్నత ప్రమాణాలతో విద్య'



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఉన్నత ప్రమాణాలతో పట్టణంలోని శ్రీ చైతన్య సీబీఎస్ హైస్కూల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ చైతన్య సీబీఎస్ హైస్కూల్ కరస్పాండెంట్ కె నరసింహ ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల 31వ వార్షికోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణంలో గత 31 ఏండుగా శ్రీ చైతన్య హై స్కూల్ యజమాన్యం పట్టణ పిల్లలతోపాటు గ్రామీణ ప్రాంత పిల్లలకు లాభా పేక్షతో కాకుండా నాణ్యమైన విద్యా బోధనను అందిస్తూ నేడు సిబిఎస్ హైస్కూల్ గా అప్ గ్రేడ్ అయి తొమ్మిది వందల మంది విద్యార్థులతో మేటి స్కూల్ గా ఉందన్నారు. స్థానికుడైన డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ నరసింహ విద్యార్థులకు అన్ని విధాలుగా చేదోడు వాదోడుగా ఉంటూ, ఫీజుల విషయంలో వారి తల్లిదండ్రులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా విద్యను పదిమందికి అందించాలనే ఉద్దేశంతోనే స్కూల్‌ను ముందుకు తీసుకు వెళుతున్నారని అభినందించారు. శ్రీ చైతన్య హై స్కూల్‌లో చదివిన ఎంతో మంది విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలో స్థిరపడ్డారన్నారు. అదేవిధంగా హైస్కూల్ తో పాటు ఇంటర్మీడియట్ విద్యను కూడా కొనసాగించాలని, పేద విద్యార్థులకు, ప్రతిభావంతులకు ఎప్పటిలాగే స్కూల్ యాజమాన్యం అండగా ఉండాలని సూచించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి రేపటి భావిభారత పౌరులుగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. చదువుతోపాటు విద్యార్థులకు మక్కువ ఉన్న క్రీడల్లో రాణించేలా చూడాలన్నారు. మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పటాన్‌చెరు డీఎస్పీ భీమ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉంటూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని చదువులో మేటిగా ఎదగాలన్నారు. చదువుతోపాటు విద్యార్థులకు క్రమశిక్షణ కూడా ముఖ్యమని విద్యార్థులకు ఇత బోధ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులకు మెమొటోలు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎంఈఓ పిపి రాథోడ్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిర్గాపూర్ ఎస్టీ గురుకుల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

భవనంపై నుంచి గురుకుల విద్యార్థిని మృతి చెందిన ఘటనలో.. నిర్లక్ష్యంగా వ్యహరించిన సిర్గాపూర్ ఎస్టీ గురుకుల ప్రిన్సిపాల్‌ని సస్పెండ్ వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. విద్యార్థిని మృతిపై జిల్లా ఉన్నత అధికారితో విచారణ చేయాలన్నారు. విద్యార్థిని చనిపోయి వారం రోజులు గడుసున్నా.. ఈ ఘటనపై జిల్లా ఉన్నత అధికారులు విచారణ జరపకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. సిబ్బంది వేధింపులతోనే విద్యార్థి ఈ ఘటనకు పాల్పడినట్టు అనుమానాలు ఉన్నాయని ఆరోపించారు. విద్యార్థిని మృతదేహానికి పోస్టుమార్టం చేయాలని.. అప్పుడు ఏం జరిగిందో తెలుస్తుందన్నారు. అమ్మాయి పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకుని.. ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలన్నారు. విద్యార్థిని కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్‌గ్రేషియో, కుటుంబంలో ఉద్యోగం కల్పించాలన్నారు. కాగా న్యాయం కోసం స్కూల్ ఎదుట విద్యార్థిని బంధువులు ధర్నా చేస్తుంటే.. వారి మీదే అక్రమంగా కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. ఆ కేసులు ఎత్తివేసి మృతి చెందిన విద్యార్థినీ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులను ఐక్యం చేసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ , రాజకుమార్, శ్రీను, విద్యార్థులు పాల్గొన్నారు.




రోడ్డు ప్రమాదంలో దంపతులకు తీవ్రగాయాలు

నవతెలంగాణ-హత్నూర

లారీ బైకును ఢీకొట్టడంతో భార్యాభర్తలకు తీవ్ర గాయాలైన ఘటన హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని దౌల్తాబాద్ చౌరస్తా వద్ద శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌడిపల్లి మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ఉట్ల అర్చన, శ్రీకాంత్ దంపతులు ఇస్నాపూర్ అత్తగారింటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో దౌల్తాబాద్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్పీడ్ బ్రేకర్స్ ఉండడంతో బైకును స్లో చేయగా స్పీడ్‌గా వస్తున్న లారీ వారిని బలంగా ఢీకొట్టింది. దంతో ఇద్దరు లారీ టైర్ల కింద పడిపోయారు. వారికి తీవ్ర గాయాలు కాగా.. 108కి సమాచారం అందించారు. ఆలస్యమ వుతున్న అంబులెన్స్ రాకపోవడంతో ఎస్సై లక్ష్మారెడ్డి తన సిబ్బందితో వచ్చి పోలీస్ వాహనంలో హాస్పిటల్‌కు తరలించారు.



నవతెలంగాణ
సంగారెడ్డి
ఆదివారం 12 ఫిబ్రవరి 2023



జిల్లా కురుమ సంఘం ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌కు సన్మానం



నవతెలంగాణ-రాయికోడ్

మండల కేంద్రమైన రాయికోడ్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా కురుమ సంఘం ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు అంజయ్యను మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ.. ఈనెల 26న జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నూతనంగా ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు మండలంలోని కురుమ సోద రులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండల కురుమ సంఘం కార్యదర్శి రాములు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నాగార్జున, మండల కురుమ సంఘం నాయకులు మల్లేశం, తుకారం, లక్ష్మణ్, మండల కురుమ సంఘం యువజన సంఘం అధ్యక్షుడు అంజి తదితరులున్నారు.

పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎర్రోళ్ల శ్రీనివాస్



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండంలోని హుస్సేన్‌నగర్ గ్రామానికి చెందిన ఈశ్వర్ బబ్లు నూతన గృహప్రవేశ వేడుకలో టీఎస్ ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. అనంతరం అత్నూర్‌లో వైస్ ఎంపీపీ గౌసోద్దిన్ ఇంటికి వెళ్లి తేనెటీ విందును స్వీకరించారు. త దనంతరం మైనోద్దీన్‌ను పరామర్శించి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అటు పిమ్మట ముంగి చౌరస్తాలోని ఎస్-ఎల్ఆర్ గార్డెన్‌లో ముస్తఫా కుమారుడి వలిమా వేడుకలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తన్వీర్‌తో కలిసి పాల్గొని నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారిని బీఆర్ఎస్ న్యాల్కల్ మండల నాయకులు శాలువాతో సన్మానించారు. మాజీ జెడ్పీటిసి చంద్రప్ప, వైస్ ఎంపీపీ గౌసోద్దిన్, నరసి ంహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రఫీయోద్దిన్, మిర్జాపూర్ (బి) షఫీయోద్దీన్, మాజిద్ పటేల్, భూమారెడ్డి, శేఖర్ రెడ్డి, కుతుబుద్దిన్, అనీఫ్, రేషన్ డీలర్ల అధ్యక్షులు పాండురంగారెడ్డి, మాజిద్ , అబ్దుల్ రహీమన్, యువ నాయకులు ముస్తఫా, నసీర్ తదితరులు ఉన్నారు.

మల్లికార్జున స్వామి జాతర మహోత్సవానికి రూ.10వేల విరాళం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పటాన్‌చెరు నియోజకవర్గం ఖాజీపల్లి గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరుగనున్న మల్లికార్జున స్వామి వారి జాతర మహోత్సవానికి తన వంతుగా రూ.10,000 విరాళాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్‌కుమార్ రెడ్డి అందజేశారు. ఖాజీపల్లి యాదవ సంఘ సభ్యులు వెంకటేష్ యాదవ్, నరసింహ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, గణేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పట్నం మాణిక్యం



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని డీసీసీబీ వైస్ చైర్మెన్ పట్నం మాణిక్యం శనివారం దర్శించుకుని.. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వారి అమ్మమ్మ గ్రామం అదేనని.. ఆ గ్రామంతో తనకు ఎంతో అనుబంధం ఉన్నదన్నారు. గ్రామంలోని పురాతనమైన వెంకటేశ్వర దేవాలయానికి తన వంతు సాయం ఎల్లవేళలా అందిస్తానన్నారు. వైఎస్సార్ టీపీ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, సదాశివపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ రమేష్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ప్రేమానందం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ బీఆర్ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన నాగేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఢిల్లీ పర్యటనలో ఉన్న సంగారెడ్డి నియోజకవర్గ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్.. ఢిల్లీలో సర్దార్ పటేల్ మార్గ్‌లో ఉన్న బీఆర్ఎస్ కేంద్ర పార్టీ కార్యాలయాన్ని నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా నాగేష్ మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో దేశానికి కేసీఆర్ లాంటి ముందు చూపు ఉన్న నాయకుడు ప్రధాని కావాలి అన్నారు. కేసీఆర్ ప్రధానమంత్రి అయితే దేశం మొత్తం తెలంగాణ మెడల్ స్కీమ్స్ అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ వల్ల రైతులకు ఎంతో మేలు అవుతుందన్నారు. అబ్ కి బార్ కిసాన్ సర్కార్ నినాదంతో రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లా బీఆర్ ఎస్ నాయకులు చౌకంపల్లి శివ కుమార్, బోడపల్లి రామకృష్ణ, తంగడపల్లి నర్సింలు, శాంతు కుమార్, కంది మల్లికార్జున్ మొదలైన వారు పాల్గొన్నారు

వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో నీలం మధు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల భాగంగా శనివారం కళ్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయ కులు నీలం మధు ముదిరాజ్ పాల్గొని స్వామి వారిని దర్శించు కున్నారు. ప్రత్యేక పూజల ు చేశారు. కౌన్సిలర్లు గుండ్ల సుజాతమహేందర్ రెడ్డి, గోపలమ్మ రాములు, ధర్మా రెడ్డి, పెంటారెడ్డి, మాధవ రెడ్డి, తలారి కృష్ణ, ఉదయ భాస్కర్ రెడ్డి, శంకర్, శ్రీను, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉమామహేశ్వర ఆలయ నిర్మాణానికి రూ.50వేల విరాళం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి నియోజకవర్గంలోని కలబ్‌గూర్ గ్రామ శివారు పరిధిలోని మంజీరా క్యాంపస్‌లో గల గంగా సహిత ఉమామహేశ్వర ఆలయ నిర్మాణానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది కె. దయాకర్ రెడ్డి రూ.50 వేలను విరాళంగా అందించారు. ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక బాటలో నడుచుకోవాలన్నారు.

పుల్కల్ తహసీల్దార్ స్వర్ణలత బదిలీ



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ తహసీల్దార్‌గా స్వర్ణలత బాధ్యతలు స్వీకరించి రెండు నెలలు గడవక ముందే జోగిపేటకు బదిలీ అయ్యారు. కాగా జహీరాబాద్ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ ఇక్కడి బదిలీపై వస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. అయితే పుల్కల్ తహసీల్దార్ గత రెండు నెలల నుంచి విధులకు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని.. కొత్తగా వచ్చే తహసీల్దార్ అయినా సరిగ్గా కార్యాలయానికి రావాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని.. వాటిని వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

శ్రీశైలానికి బయల్దేరిన శివ స్వాములు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామానికి చెందిన శివస్వాములు 35 రోజులపాటు ఉపవాసాలు, నిష్ఠ నియమాలతో శివలింగానికి పూజలు చేసి.. ఇరుముడి సమర్పిం చడానికి శనివారం రేజింతల్ నుంచి శ్రీశైలానికి బయల్దేరారు. శివ స్వాములు గణేష్ , అంజన్న, చింటూ, ప్రశాంత్, నవీన్, మల్లన్న తదితరులు తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం..



నవతెలంగాణ-పుల్కల్

గ్రామాభివృద్ధే ధ్యేయంగా గ్రామంలో పనులు చేపడుతున్నామని బస్వాపూర్ సర్పంచ్ బేగరి సంగమ్మ విష్ణయ్య అన్నారు. గ్రామంలో శనివారం సీసీరోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడారు. గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు అవుతుండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వ హయంలో జరగలేని పనులు.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరిగాయన్నారు. బస్వాపూర్‌ను మండలంలోనే కాకుండా జిల్లా స్థాయిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామన్నారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయ కుమార్, ఉపాధ్యక్షులు, విష్ణయ్య, గ్రామాధ్యక్షులు బర్మల రాజు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మహనీయులను కించపరిచేలా మాట్లాడితే సహించబోం

నవతెలంగాణ-నారాయణఖేడ్

భారత రాజ్యాంగా నిర్మాత, బాబాసాహెబ్ అంబేద్కర్ పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని.. మహనీయులను కించపరిచేలా ఎవరు మాట్లాడిన సహించే ప్రసక్తే లేదని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు చిలకమర్రి నరసింహ అన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజాస్వామ్య భారత దేశానికి ప్రపంచం లోనే మెరుగైన రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని.. అలాంటి ఆయన్ను కొంతమంది దుర్మా ర్గులు కించపరచడం బాధాకరమన్నారు. మహానుభావులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని పార్టీలు, కులాలు, మతాల కతీతంగా ప్రతీ ఒక్కరూ స్వచ్ఛందంగా ఖండించాలన్నారు. అమర్ ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని డిమాం డ్ చేశారు. లాంటి ఘటనలు పునరావృతం అయితే ఊరుకోబోమని హెచ్చరించారు.

ఘనంగా పాత పంటల ముగింపు జాతర

- రోజుకో గ్రామం చొప్పన నెలరోజుల పాటు సాగిన ఉత్సవాలు
- హాజరైన అదనపు కలెక్టర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు, పలువురు విదేశీయులు
- జీవవైవిధ్య ఉత్తమ రైతులకు సన్మానం
- ఆకట్టుకున్న జానపద కళలు, పల్లె పాటలు





నవతెలంగాణ-ఝరాసంగం

చిరుధాన్యాల ప్రాముఖ్యత.. సేంద్రీయ వ్యవసాయం వల్ల కలిగే ప్రయోజనాలు రైతులకు వివరించి.. సాగు చేసే విధంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కేంద్రంగా డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ కృషి చేస్తోంది. ఇందులో భాగంగా గత 23 ఏండ్లుగా ప్రతీ సంక్రాంతి పండుగ సందర్భంగా పాత పంటల జాతర నిర్వహిస్తున్నారు. నెలరోజుల పాటు జరిగిన జాతర ఒక్కో రోజు.. ఒక్కో గ్రామంలో నిర్వహిస్తారు. అందులో భాగంగా ఈయేడు శనివారం డెక్కన్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఝరాసంఘం మండలం లోని మచునూర్ గ్రామంలో గల 'పచ్చసాలె' ఆవరణంలో 23వ ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముగింపు ఉత్సవాలకు జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డి.సత్యనారాయణ రాజు దిశా కన్స్యూమర్ మూమెంట్, డాక్టర్ అర్చన పట్నాయక్ ప్రొఫెసర్ ఐఐటి ఖరగపూర్, డాక్టర్ ఆర్ అఖిలేశ్వరి సీనియర్ జర్నలిస్ట్, షేక్ అన్వర్ అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్, డాక్టర్ సివి రత్నావతి, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన సమావేశంలో అదనపు పాలనా అధికారి వీరారెడ్డి మాట్లాడుతూ.. జహీరాబాద్ ప్రాంతంలో ఉన్న డీడీఎస్ వల్ల ఉమ్మడి మెదక్ జిల్లాతో పాటు ప్రస్తుత సంగారెడ్డి జిల్లాకు మంచి పేరు ఉందన్నారు. తృణధాన్యాలు తినడం వల్ల రోగాలు దరి చేరవన్నారు. శక్తి లేని ఆహారం తినడంతో మనుషుల ఎదుగుదల తగ్గిపోతుందన్నారు. కాబట్టి వీటిని భవిష్యత్తు తరాలకు అందించడమే డీడీఎస్ లక్ష్యమన్నారు. ఇది ఒక సహకార ఉద్యమంలో కొనసాగి ముందుకు తీసుకె ళ్లాలన్నారు. వీటి వెనక కుటుంబ సహకారం ఎంతో ఉందన్నారు. ఐఐఎంఆర్ డైరెక్టర్ సి.వి రత్నావతి మాట్లాడుతూ.. జొన్న పంట పై గత 34 ఏండ్లుగా పరిశోధన కొనసాగిస్తున్నామన్నారు. జొన్నతో బీర్లు సైతం తయారు చేయ వచ్చన్నారు. రాగి జావా తీసుకోవడం వల్ల కంటి సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. చిరుధాన్యాలను ఇతర దేశాలకు ఎగమతి చేయాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో జి-20 సమావేశాలలో చిరుధాన్యాల ప్రదర్శనలు ఏర్పాటు చేసి వాటిపై మాట్లాడతామన్నారు. ఆవాలపై జన్యు మార్పిడి జరగకుండా జరగకుండా దేశవ్యాప్తగా మహిళా సంఘాలతో కలిసి పోరాటం చేస్తామని.. ఈ విషయమై కలెక్టర్ కు సైతం వినత పత్రం అందజేస్తామని డాక్టర్ వి రుక్మిణి రావు అన్నారు. అంతకుముందు జాతరకు సహకరించిన మహిళా సంఘం సభ్యులకు ఘనంగా సన్మానించారు. డీడీఎస్ పౌండర్ పివి సతీష్, సర్పంంచ్ రాజు కుమార్, మాణిక్యం, నర్సింలు వివిద గ్రామాలకు చెందిన ప్రజలు హాజరయ్యారు.



రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకోవాలి

నవతెలంగాణ-జోగిపేట

ప్రజలు, కక్షిదారులు తమ కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని జోగిపేట మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ధనలక్ష్మి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమయం, డబ్బులు వృధా కాకుండా కేసులను త్వరగా పరిష్కరించుకో వాల న్నారు. రాజీ మార్గమే రాజ మార్గమని అన్నారు. రాజీ కుదు ర్చుకొని ఇరువు రు కలిసిమెలిసి ఉండాలని సూచిం చారు. ఈ లోక్ అదాల త్‌లో వివిధ రకాల 139 కేసులను పరిష్క రించినట్లు తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసి క్యూటర్ స్వాతి గౌడ్, ఏజీ పి హరి నారాయణ వర్మ, బార్ అధ్యక్షులు వెంకట్ రామ్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు నారాయణ రెడ్డి, విట్టల్ రెడ్డి, కృష్ణారెడ్డి, సంగమేశ్వర్, శ్రీకాంత్, లింగమయ్య, చం ద్రారెడ్డి, శివ ప్రసాద్, వెంకట కృష్ణ, మల్లేశం, ప్రేమ్ పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సింగూరుకు రూ.17.87 కోట్లు కేటాయింపు

- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మెదక్ జిల్లాకు తలమానికంగా నిలిచిన సింగూరు ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌లో రూ.17.87 కోట్లను కేటాయించింది. ప్రాజెక్టు నిర్వహణతో పాటు కాలువల నిర్మాణం, మరమ్మతులు, ఇతరత్రా అభివృద్ధి పనుల కోసం బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వెచ్చించనున్నారు. దీంతో అందోల్ నియోజకవర్గం రైతాంగం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా ప్రధాన కాలువల పనులు, నీటి పంపిణీల కాలువల అభివృద్ధి కోసం అవసరమైతే భూసేకరణ కొరకు కూడా నిధులను వెచ్చించే అవకాశం ఉన్నట్టు తెలుస్తుంది. సింగూరు కాలువ నీటి వినియోగంతో ప్రతీ ఎకరాకు సకాలంలో పంటలు పండించుకోవచ్చని రైతులు ఆశాభావంతో ఉన్నారు. అదేవిధంగా పర్యాటక ప్రాంతంగా పేరొందిన సింగూర్ ప్రాజెక్టు ప్రాంతం పూర్తి స్థాయిలో అన్ని వసతులతో కూడా మరింతగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, మెదక్ తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు వస్తుండడంతో సింగూర్ వద్ద ప్రతి రోజు సందడి నెలకొని ఉంటుంది. వర్షాకాలంలో వరద నీరు పెద్ద ఎత్తున చేరుకుని సింగూరు ప్రాజెక్ట్ పర్యావరణాన్ని తిలకించేందుకు వచ్చే వారితో మరింతగా సందడిని నిలుపుకుంటుంది. కాగా అక్కడ ఉన్న పార్కులో మరమ్మత్తులు చేయాల్సిన ఆవశ్యత ఎంతైనా ఉంది. ఇప్పటికే ఆ పార్కులో ఉన్న చెత్తా చెదారంతో పాటు మందుబాబులకు అడ్డగా మారడంతో అసౌకర్యం, ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. పర్యాటక అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.బడ్జెట్ లో కేటాయించిన నిధుల వ్యయంతో పార్కును తప్పనిసరిగా అభివృద్ధి చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. నిధుల సద్వినియోగానికి అధికారులు, పాలకులు కృషి చేయాలని పేర్కొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా చిట్కుల్‌లో శివోత్సవం

- 12 శివలింగాల అవతారాలకు భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం
- ప్రముఖ గాయనీ గాయకులతో సంగీత విభావరి
- ఇస్నాపూర్ చౌరస్తా నుంచి కార్యక్రమ వేదిక వరకు శోభ యాత్ర
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు



నవతెలంగాణ-పటాన్‌చెరు

మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18న రాత్రి చిట్కుల్‌లో నిర్వహించే శివోత్సవం కార్యక్రమం చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ పేర్కొన్నారు. ఈనెల 18న హెచ్ఎంటీవీతో కలిసి నిర్వహించతలపెట్టిన శివోత్సవంపై ఎంఎన్ఆర్ యువసేన సభ్యులతో చిట్కుల్‌లో జరిగిన సమావేశంలో ఎన్ఎంఆర్ యువసేన సభ్యులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమానికి భక్తులు వేల సంఖ్యలో హాజరుకానున్న నేపథ్యంలో ఏ ఒక్కరికి ఇబ్బంది కాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఉండాలని, అక్కడే నిలుపుకునేలా యువసేన సభ్యులు చూడాలన్నారు. కార్యక్రమం నిర్వహించే మల్లన్నగుడి ప్రాంగణంతో పాటు చిట్కుల్ గ్రామం మొత్తం శివనామస్మరణ తో మారుమోగాలన్నారు. చిట్కుల్ లో ఆ పరమశివుడే తాండవించిన అనుభూతి భక్తులకు కలగాలన్నారు. 12 శివలింగ అవతారాలకు భక్తి శ్రద్ధలతో రుద్రాభిషేకం ఉంటుందని, నర్మదా నది నుంచి శివలింగాన్ని తీసుకువస్తున్నట్లు చెప్పారు. శివపార్వతులకు ఇస్నాపూర్ చౌరస్తా నుంచి కార్యక్రమ వేదిక వరకు శోభయాత్ర ఉంటుందని తెలిపారు. శివపార్వతుల కళ్యాణం, లింగోద్భవ సమయంలో అభిషేకం, హెూమం, మహన్యాస రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరుగుతాయన్నారు. గీతామాధురి, శ్రీకృష్ణ, రేవంత్, సాహితీ చాగంటి, మధు ప్రియ వంటి ప్రముఖ గాయనీగాయకులచే సంగీత విభావరి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న శివోత్సవం కు వేలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంతో ఎంఎన్ఆర్ యువసేన సభ్యులు భక్తి భావంతో సేవకులుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పటాన్ చెరు నియోజక వర్గ ఎన్ఎమ్ఆర్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



నవతెలంగాణ-జిన్నారం

కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధికి పెద్ద పీట వేస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రతీ గ్రామంలో సీసీరోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణానికి తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో నిధులు కేటాయిస్తోందనిన్నారు. జిన్నారం మండలం జంగంపేట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ, నియోజకవర్గ విధుల పత్రం ద్వారా మంజూరైన రూ.40 లక్షలతో చేపట్టిన పలు సీసీరోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు, నూతన సీసీ రోడ్ల నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిదులతో కలిసి శనివారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పటాన్చె రు నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిదుతున్నామన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆంఎస్ సీనియర్ నేత వెంకటేష్ గౌడ్, గుమ్మడిదల జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సర్పంచ్ వెంకటయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, షేక్ హుస్సేన్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి

- కార్మిక కోడుల రద్దు కోసం కేంద్రంపై పోరాటం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్



నవతెలంగాణ-పటాన్‌చెరు

పెరుగుతున్న ధరల కనుగుణంగా కనిస వేతనాలు పెంచాలని.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో జరిగిన సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లికార్జున్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ దివాలాకోరు విధానాల మూలంగా గ్యాస్, పెట్రోల్, డీజిల్ ఉప్పు, పప్పు, బియ్యం నిత్యవసర సరుకుల ధరలు పెద్ద ఎత్తున పెరిగాయని, కానీ కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదని ఆవేదన చెందారు. ప్రస్తుతమున్న ధరలకు అనుగుణంగా ఒక కార్మికునికి ఎనివిది గంటలు పని చేస్తే కనీసం రూ.26 వేలు వస్తే గాని కుటుంబం గడిచే పరిస్థితి లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌ల మూలంగా కార్మికులు రోడ్డు పాలయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నంలో భాగమే లేబర్ కోడుల మార్పు అని విమర్శించారు. ఈ విధానాలపై సీఐటీయూ అన్ని కార్మిక సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేసిన విషయం గుర్తు చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతు.. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పరిశ్రమల యజమాన్యాలు కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తు కనీస వేతనాలు, ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్, సెలవులు ఇవి ఏమి అమలు చేయట్లేదన్నారు. కార్మికుల సమస్యలపై సీఐటీయూ నెల రోజులపాటు పెద్ద ఎత్తున క్యాంపియన్ తీసుకున్నదని మార్చి 1న లేబర్ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిందన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికులకు న్యాయం చేయాలని.. లేని యెడల కనీస వేతనాల పెంపుదల కోసం కార్మికవర్గం ఐక్యంగా పెద్ద ఎత్తున ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సింహారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, నాయకులు విఎస్ రాజు, తిరుపతి, జయ కుమార్, సుధాకర్, వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్, విష్ణు పాల్గొన్నారు.

పత్తిపంటకు గిట్టుబాటు ధరకోసం పోరాడుతాం



నవతెలంగాణ-మునిపల్లి

పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం పోరాడుతామని బీఎస్పీ జిల్లా నాయకులు ముప్పారం ప్రకాష్ అన్నారు. పత్తి పంటకు సరైన గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యాయత్నానికి యత్నించిన మండలంలోని ఖమ్మంపల్లి రైతు కలాల్ సత్తయ్య గౌడ్‌ను శనివారం ఆయన పరామర్శించారు. రైతుల పక్షాన బీఎస్పీ పోరాడుతుందని.. రైతులు అధైర్యపడొద్దన్నారు. గిట్టుబాటు ధర గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని గౌడ్‌కు హామీ ఇచ్చారు.

ధర లేదు.. అప్పలెట్ల తీర్చాలి?

కాగా బాధిత రైతు మాట్లాడుతూ.. 'పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నా. పెటుబడికి సుమారు రూ.3లక్షల పైనే ఖర్చు అయింది. అప్పులు తెచ్చి సాగు పంట పండించిన. చివరికి పంట చేతికొచ్చిన తర్వాత ధర లేకుండా పోయింది.యాభై క్వింటాళ్ల పంట పండినప్పటికీ.. ధర మాత్రం చాలా తక్కువగా ఉన్నది. వచ్చే పైసలు కైలుకు పోతే.. బాకీలు ఎలా తీర్చాలి. దీంతో ఏం చేయాలో తెలియక ఆత్మహత్య చేసుకుందామని పురుగుల మందు తాగాను.' అని వాపోయాడు.

టాస్క్‌లో రాణించిన ఆచార్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



నవతెలంగాణ-జహీరాబాద్

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోలోని ఆంటోనీ ఉమెన్స్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన టాస్క్ జాబ్ మేళాలో ఆచార్య డిగ్రీ కళాశాలకు చెందిన 25 మంది విద్యార్థులు వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు ఎంపికైట్లు ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతల హరి కుమార్ తెలిపారు. స్థానిక కళాశాలలో, వివిధ పరిశ్రమల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాల విద్యార్థులు వివిధ కార్పొరేట్ రంగాలతో పాటు దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారన్నారు. ప్రస్తుత సంవత్సరం కూడా 25 మంది విద్యార్థులు హెచ్‌వన్‌హెచ్ఆర్ బజాజ్ అలియాంజ్ టెలి పర్ఫామెన్స్ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించడం ఎంతో అభినందించదగ్గ విషయమన్నారు. ఉద్యోగాలు సంపాదించిన సంస్థల్లో నిబ్బతతో విధులు నిర్వహించి జహీరాబాద్ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాల టాస్క్ నిర్వాహకులు ముత్త కుమార్, నరసిం హులు, కళాశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అధ్యాపకులు రామచంద్రం, చందు, దత్తు, రమేష్, నిఖిత, లావణ్య, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొన్న కౌన్సిలర్ దంపతులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో రెండో రోజు శనివారం ఉదయం 10 గంటలకు అత్యంత కీలక ఘట్టం శ్రీ భూ సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని ఆగమపండిత వేదాంతి రంగనాథ ఆచార్యులు, వారి శిష్య బృందం, ఆలయ అర్చకులు అనంతయ్య ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్యన నిర్వహించారు. స్వామివారి కళ్యణోత్సవంలో బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి దంపతులు పాల్గొన్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ క్రతువును వీక్షించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజన ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న నాయకులు చంద్రారెడ్డి దంపతులను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కౌన్సిలర్ గోపాలమ్మ, ఆలయ కమిటీ సభ్యులు ధర్మ రెడ్డి, పెంటారెడ్డి, మున్సిపల్ నాయకులు రమణయ్య, చంద్రారెడ్డి, వెంకటయ్య, బాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివనామ స్మరణలోనే సంపూర్ణ సంతోషం



నవతెలంగాణ-సదాశివపేట


శివనామస్మరణలోనే సంపూర్ణ సంతోషముంటుందని.. ప్రతీ ఒక్కరు దైవమార్గంలో నడుచుకోవాలని పిల్లోడి రాచన్న గురుస్వామి అన్నారు. శనివారం 12 జ్యోతిర్లింగాల మహా పడిపూజ శ్రీ సంగమేశ్వర మందిరం సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వామివారికి మహాభిషేకం, బిల్వార్చన, శివమాల ద్వారా స్వాముల ఆటపాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం 12మెట్ల పడిన వెలిగించి పాల్గొన్న స్వాములకు భక్తులందరికీ తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా రా చన్న గురుస్వామి పూజారులు జి.మోహన్‌రావు, నారాయణరావులు మాట్లాడారు. అనంతరం సన్నిధానం స్వాములు జ్యోతిర్ముడి కట్టుకొని ఊరేగింపుగా దుర్గామాతను దర్శించుకొని శ్రీశైల గిరికి బయలుదేరి వెళ్లారు. సన్నిధానం గురు స్వాములు సుధాకర్ గురుస్వామి, సంగమేశ్వర్ గురుస్వామి, శ్రీనివాస్ గురు స్వామి, రాజశేఖర్, గురుస్వామి రమేష్, గంగారం గురుస్వామి, రమేష్ గురు స్వామి, రవి గురుస్వామి, మల్లేశం గురుస్వామి, కౌన్సిలర్ శివకుమార్, ముద్ద నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

మున్సిపాల్టీ పరిధిలోని బాలాజీ నగర్‌లో గల శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 16వ బ్రహ్మోత్సవాల్లో భాగంగా కొలన్ బాల్ రెడ్డి దంపతుల చేతుల మీదుగా శ్రీవారి కల్యాణోత్సవం జరిపించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాజి ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, వి.వేణుపాల్ రెడ్డి, బచూపల్లి జైపాల్ రెడ్డి, కొత్వాల్ హరికృష్ణారెడ్డి, భక్తులు పాల్గొన్నారు.



పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత



నవతెలంగాణ-నర్సాపూర్

పేదింటి వధువు వివాహానికి పుస్తె మట్టెలు అందజేత సేవారత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ పుస్తెమట్టెలను అందజేశారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట్ మండలం సూరారం గ్రామానికి చెందిన రావణ బోయిని రజిత రఘుపతి దంపతుల కూతురు లాస్య వివాహానికి శనివారం శివంపేట మండల పరిధిలోని పిలుట్ల గ్రామానికి చెందిన సేవారత్న అవార్డు గ్రహీత బీఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి బండారి గంగాధర్ తనవంతు సహాయంగా పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాకలి స్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశం, నాయకులు శేఖర్, వెంకటేశం, భూపతి, కృష్ణమూర్తి, పెద్దపులి బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు (కే.జీ)



ఫారంరేటు	- రూ. 96
రిటైల్	- రూ. 118
విత్‌స్కిన్	- రూ. 171
స్కిన్‌లెస్	- రూ. 195

యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ రాథోడ్



నవతెలంగాణ-నర్సాపూర్

యూత్ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయి నుంచి బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శివ రాథోడ్ అన్నారు. బుధవారం నర్సాపూర్‌లో జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపడుతున్న యూత్ జోడో బూత్ జూడో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, యూత్ జోడు బూత్ జోడు వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా శివ రాథోడ్ మాట్లాడుతూ యూత్ జూడో బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా గ్రామ గ్రామాన యూత్ కాంగ్రెస్‌ను బలోపెతం చస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సైజర్, అసెంబ్లీ అధ్యక్షులు రియాజ్ అలీ, ఉపాధ్యక్షులు సందీప్, జిల్లా ప్రధాన కార్యదర్శి రామా గౌడ్, నర్సాపూర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ప్రసాద్, నర్సాపూర్ సోషల్ మీడియా ఇన్చార్జి మల్లేష్, నర్సాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ కుమార్, నాయకులు వసీం, దన్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

సర్పంచ్ సుప్రజ భాస్కర్

నవతెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ గ్రామ పంచాయతీ పరిధిలోని గొల్లగుడం గ్రామంలో సీసీ రోడ్డు పనులను సర్పంచ్ నాయికోటి సుప్రజ భాస్కర్ శనివారం ప్రారంభించారు. బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భక్షుల వీరప్ప, డైరెక్టర్ సాదు కిషన్, చింతరవి, కమ్మరి సిద్దయ్య, ఉప సర్పంచ్ పట్నం ప్రమీలతో కలిసి సర్పంచ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్‌లు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారని సర్పంచ్ సుప్రజ భాస్కర్ అన్నారు. గ్రామ పంచాయతీ సాధారణ నిధుల ద్వారా సీసీ రోడ్డు పనులను చేపడుతున్నామని తెలిపారు. ప్రజలు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి నాయికోటి భాస్కర్, పట్నం రాములు, శివయ్య, బాలయ్య, సాయిలు, పోచయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అల్లాదుర్గం సీఐ జార్జ్



నవతెలంగాణ-రేగోడు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అల్లాదుర్గం సీఐ జార్జ్ అన్నారు. శనివారం మండలంలోని కొండాపురం గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయకూడదని తెలిపారు. వాహనాల చట్టం ప్రకారం రోడ్డు భద్రతలు పాటించాలని వాహనదారులకు సూచించారు, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సరైన పత్రాలు లేని 25 వాహనాలను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో నలుగురు ఎస్సైలు, ముగ్గురు ఏఎస్ఐలు మొత్తం 36 మంది పోలీసులు పాల్గొన్నారు .

పేదింటి వధువు వివాహానికి రూ.10 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-నర్సాపూర్

శివంపేట పట్టణానికి చెందిన సోమసాని నర్సింలు లక్ష్మి దంపతుల కూతురు వివాహానికి శనివారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సహాయంగా రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు దొడ్ల అశోక్, దావూద్, ఖదీర్, రేవంత్, రాజు , వెంకటేష్, దర్శన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ ఉత్సవాలు



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

వైభవంగా శ్రీ దుర్గామాత ఆలయ ఉత్సవాలు జరిగాయి. చిన్నశంకరంపేట మండలంలోని జంగరాయిలో వెలసిన శ్రీ దుర్గామాత ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. శనివారం ఉదయం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన చండీ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భాగ్యలక్ష్మి, సర్పంచి బందేల జ్యోతి, మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం ఆచూకీ లభ్యం

నవతెలంగాణ-తొగుట



గుర్తు తెలియని మృతదేహం ఆచూకీ లభించిందని ఎస్ఐ కర్నాకర్ రెడ్డి తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం రాత్రి మల్లన్నసాగర్ లోపలి వైపు గుర్తుతెలియని శవం లభించిందన్నారు. మృతదేహంపై ఉన్న బట్టలను, వాటి వివరాలను వాట్సప్ గ్రూపులలో పంపించడం వల్ల ఆచూకీ తొందరగా లభించిందన్నారు. గజ్వేల్ మండలం అంది పూర్ గ్రామానికి చెందిన వడ్ల రాములు తొగుట పోలీస్ స్టేషన్ వచ్చి శవం యొక్క బట్టలను పరిశీలించి, మృతదేహం తన రెండవ తమ్ముడు వడ్ల వెంకటేశం (40)దేనని గుర్తించినట్లు చెప్పారు. అతను పుట్టినప్పటి నుంచి మతిస్థిమితం సరిగా లేక, మాటలు రాక ఇంటి వద్దనే ఉండేవాడన్నారు. అతనికి వివాహం కాలేదని గతంలో కూడా రెండు, మూడు సార్లు ఇంట్లో వారికి చెప్పకుండా ఎక్కడ పడితే అక్కడకు వెళ్లాడని వివరించారు. వెంకటేశం 13వ తేదీ సెప్టెంబర్ 2022ను ఇంట్లో నుంచి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయడాన్నారు. అదే సమయంలో గజ్వేల్ పోలీసు స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారన్నారు.

రాజీయే రాజ మార్గం



నవతెలంగాణ-మెదక్ రూరల్

రాజీయే రాజమార్గమని, ఏ సమస్యనైనా రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని జాతీయ లోక్ ఆదాలత్ ద్వారా రాజీమార్గం ఎంచుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ లక్ష్మి శారద అన్నారు. శనివారం జిల్లా కోర్టు సముదాయంలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిగా, సామరస్యంగా, సులువైన పద్ధతిలో కేసులు పరిష్కరించుకోవడానికి చక్కటి వేదిక లోక్ అదాలత్ అని స్పష్టం చేశారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఏర్పాటు చేస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు రాజీ చేసుకొని సంతోషకరమైన, ప్రశాంత జీవితాన్ని గడపాలని ఆమె కక్షిదారులకు సూచించారు. చిన్న, చిన్న గొడవలతో కోర్టుల చుట్టూ తిరిగి సమయాన్ని, డబ్బును వృధా చేసుకోవద్దని ఆమె హితవు చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా అప్పీలుకు అవకాశం లేని కేసులకు అంతిమ తీర్పు పొందవచ్చని అన్నారు. సివిల్ కేసులతో పాటు రాజీపడే క్రిమినల్ కేసులు, వివాహ, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్, చిట్ ఫండ్, ఎలెక్ట్రిసిటీ, డ్రంక్ అండ్ డ్రైవ్, బ్యాంకుల రుణాల రికవరీలో అతి తక్కువ రిబేట్‌తో కేసులు పరిష్కరించుకోవచ్చన్నారు. సత్వర న్యాయం అందరికి చేరువ కావాలన్న ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న లోక్ అదాలత్ ద్వారా మంచి పరిష్కారం లభిస్తుందన్నారు. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జితేందర్ మాట్లాడుతూ



చరిత్రలో ఎలాంటి యుద్ధాలు జరిగినా రాజీమార్గం ద్వారానే సమస్యలు పరిష్కారం జరిగిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయన్నారు. కాబట్టి సివిల్, క్రిమినల్ తగాదాల్లో ఉన్న కక్షిదారులు ఈ వేదికను వినియోగించుకొని సత్వర న్యాయం పొంది సుఖమయ జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి రీటా లాల్ చంద్, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కల్పన, బార్ అసోసియేషన్ అధ్యక్షులు బాలయ్య, సీనియర్ న్యాయవాదులు, జిల్లా లీగల్‌అథారిటీ సభ్యులు, సూపరింటెండెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నర్సాపూర్ : రాజీయే రాజమార్గమని నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు, శనివారం నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో లోక్ ఆదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ లోక్ అదాల్‌తో కక్షిదారుల మధ్య రాజీ కుదిర్చి వీలైనన్ని కేసులను కొట్టివేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ కక్షిదారులు పంతాలకు పోకుండా ఇరు వర్గాలు రాజీ కుదుర్చుకొని, కలిసిమెలిసి ఉండాలని సూచించారు. అనవసరంగా గొడవలు పడి కేసులు పెట్టుకుని కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా, ఇరువర్గాలు రాజీ కుదుర్చుకొని గొప్ప మనసుతో కలిసిమెలిసి ఉండడమే ఉత్తమమన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీపీ సత్యనారాయణ, సీఐ షేక్ లాల్ మదర్, ఎస్ఐలు శివకుమార్, వి.రవికాంత్ రావు, న్యాయవాదులు ఎం.డి జాఫర్ అలీ, జి. శ్రీనివాస్ గౌడ్, కాజా మైనుద్దీన్ ఏ.శ్రీనివాస్. కే.ఏ శ్రీనివాస్, కే.ప్రకాష్, స్వరూప రాణి, ఆనంద్ కుమార్, సుధాకర్, నాగరాజు, మధు శ్రీ, రాజు నాయక్, జంగా శ్రీనివాస్, కోర్టు సూపరింటెండెంట్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్ : రాజీపడదగిన క్రిమినల్ కేసులు బ్యాంక్ కేసులు అన్ని కలిపి దాదాపు 194 కేసులు పరిష్కారమయ్యాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ వి.సౌమ్య ప్రిన్సిపల్ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి.ప్రియాంకలు తెలిపారు. గజ్వేల్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని చిన్న చిన్న సమస్యలతో కక్షలు పెంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటువంటి కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవడమే సరైన మార్గమన్నారు. లోక్‌అదాలత్ ఎంతో ప్రయోజనకరమని చెప్పారు. లోక్ అదాలత్‌లో వెలువరించిన తీర్పు తుది తీర్పు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఉచితంగా న్యాయసహాయం పొంది సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పారు. క్షణికావేశంలో చిన్న తప్పులు చేసి అనవసరంగా భవిష్యత్తును పాడు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేయడం వల్ల చిన్న చిన్న కేసులు సులభంగా పరిష్కరించవచ్చని చెప్పారు. పోలీసు, రవాణా, ఇన్సూరెన్స్, బ్యాంకింగ్ అధికారులు సహకరించడం ద్వారా అనేక కేసులు సులభంగా పరిష్కారమవుతాయని చెప్పారు. లోక్‌అదాలత్‌ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, అస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సుధ ఏజీపి అశోక్ రెడ్డి న్యాయవాదులు వివిధ బ్యాంక్ మేనేజర్ మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మాచారి, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణకు బీజేపీ చేసిందేమి లేదు

- ఒక్కపైసా రైతుకు మాఫీ చేయని పీఎం మోడీ
- గవర్నర్ వ్యవస్థను భ్రష్టుపట్టించింది బీజేపీ ప్రభుత్వమే
- పక్కా ఇళ్లకు రూ.5 లక్షలు కేటాయించాలని సీఎంకు సూచన
- సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని హితవు
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో చాడ వెంకట రెడ్డి ధ్వజం



నవతెలంగాణ-బెజ్జంకి

విభజన హామీలను అమలు చేయకుండా అడ్డగోలుగా జీఎస్టీ పేర దండుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి బీజేపీ ప్రభుత్వం చేసిందేమి లేదని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట రెడ్డి ధ్వజమెత్తారు. శనివారం మండల కేంద్రంలోని స్థానిక సత్యార్జునా గార్డెన్ యందు బెజ్జంకి, గన్నేరువరం మండలాల సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశానికి చాడ వెంకట రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలు, ఆస్తులను కార్పొరేట్ కుబేరులకు కట్టబెడుతూ సుమారు రూ.1200 లక్షల మొండి బకాయిలను రద్దుచేసి..ఒక్కపైసా రైతు రుణమాఫీ చేయకుండా చివరికి కూలీలను పొట్టనపెట్టుకున్న ఘనత బీజేపీ ప్రభుత్వానిదేన్నారు. చెరగని రాజ్యాంగాన్ని రచించి అందించిన ఘనత అంబేద్కరుడిదేనని, మనువాదంతో అయన రాజ్యాంగాన్ని మార్చే కుట్ర పన్నుతోందన్నారు. గవర్నర్ వ్యవస్థను భ్రష్టుపట్టించి ప్రజాస్వామ్య విధనాలను తుంగలో తొక్కి ప్రతిపక్షాల్లేని పరిపాలన చేయడానికి మోడీ సమయాత్తమవుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయుధపోరాటంలో కీలకపాత్ర పోషించి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన ఘనత కమ్యూనిష్టులదని, సర్దార్ వల్లబాయ్ పటేల్ వల్ల ప్రజాస్వామ్యం కాపాడబడిందని మోడీ చెబుతుడడం సిగ్గుచేటన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళు బడుగులకు నీడనిస్తున్నాయని సీఎం కేసీఆర్ ఇచ్చిన రెండు పడకల ఇళ్లు అశాజనకంగా లేవన్నారు. ఎన్నికల సమయాన స్థలమున్నవారందరికి పక్కా ఇళ్ల కోసం రూ.3 లక్షలు అందిస్తామని ప్రకటించడం సరైందికాదన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా రూ.5 లక్షలు కేటాయించాలని హితవు పలికారు. మునుగోడు ఎన్నికల్లో బీజేపీ తప్పుడు విధానాలను ఎండగట్టడానికే టీఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికామని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలపై ఎళ్లవేళలా సీపీఐ పార్టీ పోరాటాలు చేస్తుందన్నారు. బయ్యారం ఉక్కు తెలంగాణ రాష్ట్ర హక్కని దానిని కాపాడుకోవడానికి మార్చి 26న సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. కమ్యూనిష్టులు ఎగిరే ఎద్దుకు ముక్కుతాడులాంటివారన్నారు. ప్రతిపక్షాల్లేని ప్రభుత్వాలు ప్రభుత్వమే కాదన్నారు. రానున్న రోజుల్లో పార్లమెంట్, అసెంబ్లీలో కమ్యూనిష్టులు ప్రాతినిద్యం వహించేలా గ్రామగ్రామాన పార్టీ బలోపేతానికి ఉధృతంగా కృషి చేయాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద్రి వెంకటస్వామి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి, కిష్టపూర్ లక్ష్మణ్, మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్, గన్నేరువరం మండల కార్యదర్శి కాంతారావు అంజి రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లాధ్యక్షుడు బోనగిరి మహేందర్, జిల్లా కార్యదర్శి కనుకుట్ల శంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లాధ్యక్షుడు సంగెం మధు, ఏఐవైఎఫ్ జిల్లాధ్యక్షుడు బోనగిరి శ్రావణ్, నాయకులు నిమ్మ ధర్మారెడ్డి, మిరుదొడ్డి నరేష్, బాలమల్లు, తాడిచెట్టు హరీశ్ పాల్గొన్నారు.

నేటి నుంచి జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలి

- గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కొమురయ్య

నవతెలంగాణ-కొండపాక

గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 12 నుంచి జరిగే పాదయాత్రను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బర్ల కొమురయ్య కోరారు. శనివారం మండల కేంద్రమైన కొండపాకలో గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాలు రూ.26,000 అమలు చేసి, పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు చాలీచాలని వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. పెరిగిన ధరలతో చూస్తే ఒక కుటుంబం బ్రతకాలంటే కనీసం రూ.26 వేల వేతనం అవసరం కానీ రూ.8500/- ఇస్తూ కాలం వెళ్లదీస్తుందని తెలిపారు. కావున పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ కార్మికులకు రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వాటిని పెంచే లోపు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 60 ప్రకారం పారిశుద్ధ్య కార్మికులకు రూ.15600/-, కారోబార్, బిల్ కలెక్టర్లకి రూ.19500/-, డ్రైవర్లకు రూ.22,750 వేతనాలు పెంచాలని కోరారు. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులందరికీ పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు కార్మికులకు రావాల్సిన దుస్తువులు, సబ్బులు, నూనేలు ఇతర వస్తువులు పనిముట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇతర జిల్లాలలో కార్మికులకు రావాల్సిన హక్కులపై సర్కులర్ ఇచ్చినప్పటికీ మన జిల్లా పంచాయతీరాజ్ అధికారులు సర్క్యులర్ జారీ చేయాలని కోరారు. ప్రతి నెల జీతాలు ఇవ్వకుండా ఇచ్చే రూ.8,500 ఇద్దరు కార్మికులు తీసుకోవాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం కాకుండా 2023 జనాభా లెక్క ప్రకారం కార్మికులను నియమించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12 నుంచి జనగామ జిల్లా పాలకుర్తి నుంచి ఫిబ్రవరి 28 వరకు 17 రోజులు 300 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. పాదయాత్ర జయప్రదానికి కార్మికులు, శ్రేయోభిలాషులు సహాయ సహకారాలు అందించాలన్నారు. 28న జరిగే ముగింపు సభకు గ్రామపంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్, సీఐటీయూ మండల నాయకులు కె.కనకయ్య జీపీ కార్మికులు తలారి ఐలయ్య, గొడుగు నారాయణ, ధబ్బున సుధాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్యపరమైన సమాజాన్ని నిర్మిద్దాం

నవతెలంగాణ-దౌల్తాబాద్



మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో అంగన్వాడి పాఠశాలలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కేత-కనకరాజు, పాల్గొన్నారు. గర్భవతులను, బాలింతలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు స్వాగతించాలన్నారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పోషక పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని వాటికి సంబంధించిన మాత్రలను వాడటం మంచిదన్నారు. కాలుష్యం , బలానికి సంబంధించిన ఆహార పదార్థాలను తినాలన్నారు. అప్పుడు మాత్రమే తల్లి, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని వారు గుర్తు చేశారు. గర్భవతులు ఎక్కువగా బెల్లం పల్లి పట్టిలులాంటివి తినాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయి కృష్ణ, గ్రామ సిపి సంగీత, అలాగే హెల్త్ సూపర్‌వైజర్ పీహెచ్ఎన్ గీతా భవాని, ఏఎన్ఎం లక్ష్మి అంగన్వాడి ఉపాధ్యాయురాలు యశోద, ఆశా వర్కర్ ఆయా అలాగే గ్రామంలో గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-తొగుట



గుంతలమయమైన రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమయ్యాయి. గత కొన్ని నెలలుగా వాగ్గడ్డ నుంచి కొల్లురు ఎక్స్ రోడ్ వరకు గత కొన్ని నెలలు భారీ గుంతలు పడ్డ విషయం తెల్సిందే. రోడ్డు సరిగా లేక బస్సులు రాక చందాపూర్, పరిసర గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎంపీ దృష్టికి నాయకులు తీసుకెళ్లారు. వెంటనే ఎంపీ రిపేర్ పనుల కోసం రూ.2.88 కోట్ల నిధులు మంజూరు చేశారు. సమయం అనుకూలించక పోవడంతో పనులు ప్రారంభం కాలేదు. పనులు ప్రారంభం కావడంతో చందాపూర్ సర్పంచ్ బొడ్డు నర్సింలు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిర్మాణం పనుల కోసం నిధులు మంజూరు ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

నర్సాపూర్ ఎస్సైగా శివకుమార్



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ నూతన ఎస్సైగా శివకుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐగా పని చేసిన గంగరాజు బదిలీపై సిద్దిపేట జిల్లా భూమ్ పాల్ పోలీస్ స్టేషన్ కు వెళ్ళగా ఆయన స్థానంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పని చేసిన శివకుమార్ నర్సాపూర్ ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఎస్సైగా బాధ్యతలు చేపట్టినందున సీఐ షేక్ లాల్ మదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

లింగారెడ్డి పల్లి గ్రామ అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-రాయపోల్



అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరామని లింగారెడ్డిపల్లి బీఆర్ఎస్ నాయకులు రజినీకాంత్ తెలిపారు. శనివారం సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మున్న, మాజీ ఏఎంసి చైర్మన్ గుప్తలతో కలిసి ఎంపీ ప్రభాకర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామంలో కొన్ని అసంపూర్తి పనులు మిగిలిపోయాయని, గ్రామంలో ఉన్న సమస్యలను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి వివరించడం జరిగిందన్నారు. వాటికి నిధులు కేటాయించినట్లయితే గ్రామ అభివృద్ధి చేయవచ్చన్నారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న కుమ్మరి సంఘం భవనంకు నిధులు కేటాయించాలని విన్నవించారు. వెంటనే స్పందించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి రూ.5 లక్షలను కేటాయించారన్నారు. వెంటనే పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రణం శ్రీనివాస్ గౌడ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు నరసింహారెడ్డి,ఏఎంసీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, వాటి సభ్యులు రాజు, నాయకులు జనార్ధన్ రెడ్డి, షాదుల్లా,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

యూసుఫ్ ఖాన్ పల్లిలో అన్నప్రాసన, అక్షరాభ్యాససం



నవతెలంగాణ-మర్కుక్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని గంగాపూర్-యూసుప్ ఖాన్ పల్లి సర్పంచ్ గడ్డం ప్రసాద్ అన్నారు. శనివారం మండల పరిధిలోని యూసుఫ్‌ఖాన్ పల్లిలో అంగనవాడీ కేంద్రంలో చిన్నారి పిల్లలకు అన్నపాసన, అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ నాగమణి, ఎఎన్ఎమ్ స్వప్నవార్డు సభ్యులు అశావర్కర్ లక్ష్మీ బాయి తదితరులున్నారు.

ప్రజా ఆరోగ్యానికి బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట

రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి

నవతెలంగాణ రాయపోల్



సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రుల అభివృద్ధికి నడుంబిగించిందని రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి అన్నారు. రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం పట్ల వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో చురుకుగా పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు నిత్యం ఆస్పత్రులను పర్యవేక్షిస్తూ ఎలాంటి సమస్యలు ఉన్న వాటిని పరిష్కారం చేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందిస్తున్నారు. దానిలో భాగంగానే గ్రామాలలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి కోసం 39 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆరోగ్య కేంద్రంలో రోగులకు సరిపడా మరుగుదొడ్లు, మంచినీటి వసతి, ఫర్నిచర్, ప్రహరీ గోడ, విద్యుత్ లాంటి సమస్యలు ఉన్నాయన్నారు. ఈ నిధులతో వాటి కొరత లేకుండా ఆధునికరించవచ్చన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఆసుపత్రి అభివృద్ధికి నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, నిధులు మంజూరు చేసిన వైద్యరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు, సీఎం కేసీఆర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

నవతెలంగాణ 4
సిద్దిపేట
ఆదివారం 12 ఫిబ్రవరి 2023



కుక్కల దాడిలో 12 గొర్రెల మృతి



నవతెలంగాణ-మద్దూరు

కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి చెందిన సంఘటన ధూల్మిట మండలంలోని బెక్కల్ గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బెక్కల్ గ్రామానికి చెందిన చౌదరి దశరథం అనే గొర్రెల కాపరి రోజు మాదిరిగానే గొర్రెలను మేపుకొని వచ్చి దొడ్లోకి తోలి శనివారం ఉదయం గొర్రెల దొడ్డి వద్దకు వెళ్లి చూసేసరికి గొర్రెల దొడ్లో 12 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా బాధితుడు దశరథ మాట్లాడుతూ గొర్రెలను మెరుపుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. కుక్కల దాడిలో 12 గొర్రెలు మృతి చెందాయని, మరో 10 గొర్రెలు గాయాలతో ప్రమాదం బారిన పడ్డాయని బోరున విలపించారు. 12 గొర్రెల మృతితో సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం తనకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన కోరారు

108లో ఉద్యోగ నియామకాలు

నవతెలంగాణ-సిద్దిపేట

ఈఎంఆర్ఐ (108) సంస్థలో ఉద్యోగ నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ షేక్ సలీం, కోఆర్డినేటర్ కుమారస్వామిలు తెలిపారు. ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, పైలెట్ (డ్రైవర్), ఎమర్జెన్సీ రెస్పాన్స్ ఆఫీసర్ ఉద్యోగాల కోసం ఉద్యోగార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికేట్లు, జిరాక్స్ సెట్‌తో ఈ నెల 13వ తేదిన బురుజు వద్ద గల ఓల్డ్ ఎంసీహెచ్ స్వచ్చబడి మీటింగ్ హాల్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగే ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఈఎంటీ పోస్టుకు బీఎస్సీ (బీజెడ్సీ), బీఎస్సీ (నర్సింగ్), జీఎన్ఎం, బీ ఫార్మసీ, డీ ఫార్మసీ, డీఎంఎల్ టీ చదివిన 30సంవత్సారాల లోపు వారు అర్హులన్నారు. పైలెట్ ఉద్యోగానికి 10 తరగతి ఉత్తీర్ణతతో పాటుగా ఎల్ఎంవీ (బ్యాడ్జ్) కలిగి ఉండి 23 నుంచి 35 సంవత్సరాల వయస్సు వారు అర్హులన్నారు. ఈఆర్‌వో పోస్టుకు ఇంటర్మీడియెట్ లేదా ఏదైన డిగ్రి పాసై, బెసిక్ కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన వారు అర్హులన్నారు. ఈఆర్‌వోలు హైదరాబాద్‌లో ఉద్యోగం చేయాల్సి ఉండగా, మిగిలిన ఉద్యోగాలు సిద్దిపేట జిల్లా పరిధిలో నిర్వహించాల్సి ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 7330967634 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

యూత్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎంపీకి కృతజ్ఞతలు



నవతెలంగాణ-తొగుట

తనపై నమ్మకంతో యూత్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి మాదాసు అరుణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు తన కార్యవర్గంతో శనివారం ఎంపీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ, సిద్దిపేట బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, పీఏసీఎస్ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు సిరినేని గోవర్ధన్ రెడ్డి, సర్పంచులకు, ఎంపీటీసీ ఫోరం మండల అధ్యక్షుడు కంకణాల నర్సింలు, ఎంపీటీసీలకు, అన్ని కమిటీల డైరెక్టర్‌లకు, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షే మ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ఉపాధ్యక్షులుగా పాశికంటి వికాస్, చింత బైరారెడ్డి, బెజ్జనమైన కనకరాజు, ప్రధాన కార్యదర్శులు రాజశేఖర్, బక్కోళ్ల సంతోష్ రెడ్డి, బట్టికాడి సురేష్ గౌడ్, కోశాధికారులు లచ్చోల్ల నాగరాజు, సంయుక్త కార్యదర్శులు జిట్టమైన ఆంజనేయులు, బుర్ర ఎల్లా గౌడ్, కార్యవర్గ సభ్యులు మెట్టు వెంకటేష్, లింగం పెట సాన ప్రకాష్ తదితరులు ఉన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖాత గ్రామంలో త్రిపుర సుందరి సహిత మహాదేవ స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని కోరుతూ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రికను ఆయన నివాసంలో అందించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 19న శనివారం రాత్రి పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం జరుగుతుందని దేవాలయం కమిటీ చైర్మన్ కాచం సూర్య ప్రకాష్, గ్రామ సర్పంచ్ చల్ల దశమంత రెడ్డిలు తెలిపారు. ఈ నెల 15 నుంచి 19వ తేది వరకు మహాదేవుని స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతాయన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆయిల్ ఫామ్ వెల్ఫేర్ సోసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, నాయకులు ఆరెపల్లి రాములు, నారదాసు వాణి ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి, కృష్ణారెడ్డి, భగవాన్ రెడ్డి దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బయో మందులతో అప్రమత్తంగా ఉండాలి

- ఏఈఓ గణేష్ కుమార్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

పంటలపై పిచికారి చేసుకొనే మందులను ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకున్న తర్వాతనే దుకాణాదారులు రైతులకు ఇవ్వాలని గజ్వేల్ మండల ఏఈఓ గణేష్ కుమార్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ మండల రైతులు వేస్టేజ్ కంపెనీ బయోమందులు వాడటం అంత సురక్షితం కాదన్నారు. వాటిని పరిశీలించి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గ్రోత్ స్టిములేటర్స్‌గా పిలవబడే ఈ మందులను గొలుసుకట్టు విధానంలో రైతులకు గ్రామాల్లో నేరుగా అమ్మేస్తున్నారని పేర్కొన్నారు. వీటిలో ఉండే హుమిక్ ఆసిడ్ ఫులవిక్ ఆసిడ్ వంటివి ఇతర ఎరువుల లాగానే బలానికి పనిచేస్తాయన్నారు. గొలుసుకట్టు ఏజెంట్లు గ్రామాల్లోని రైతులను మభ్యపెడుతున్నట్టుగా రైతుల నుంచి సమాచారం అందిందన్నారు. ముఖ్యంగా కాండం తొలుచు పురుగు నివారణకు వాడే రసాయనిక పురుగు మందు గులికలకు బదులుగా ఈ వెస్టిజ్ ఉత్పత్తులు వాడితే రైతులు తమ పంటను నష్టపోక తప్పదన్నారు. గత సీజనులో ఈ మందులు ఎటువంటి ప్రభావం చూపలేదని సిద్దిపేట జిల్లా పరిధిలోని పలు గ్రామాల రైతుల నుంచి వ్యవసాయాధికారులకు పిర్యాదులు అందాయన్నారు. రైతులను తప్పుదోవ పట్టిస్తున్న ఈ కంపనీ వారు ప్రతి గ్రామంలో రైతుల్లోనే నలుగురిని కమీషన్ల ఏజెంట్లుగా పెట్టుకుని రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ తెలియజేస్తుదన్నారు. ఇలా కమీషన్ల కోసం రైతులను తప్పుదోవ పట్టించే వారిపై చర్యలకు పై అధికారులకు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం



నవతెలంగాణ-దౌల్తాబాద్

శ్రీ చాముండేశ్వరి గురు దత్త పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల స్థా యి క్రికెట్ టోర్నమెంట్‌ను దొమ్మాట గ్రామంలో శనివా రం ప్రారంభించారు. వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇప్ప లక్ష్మి పోచయ్య , ట్రస్ట్ డైరెక్టర్ కొడకండ్ల శ్రీరామ వరుణ్ శర్మ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు పూజిత వెంకట్ రెడ్డి టోర్నిని ప్రారంభించారు. అనంతరం స్థానిక విలేకరులతో వారు మాట్లాడా రు. దొమ్మాటలో 11, 12, 13, 14. తేదీలలో జరిగే ఈ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వివిధ గ్రామాలకు సంబంధించిన క్రికెట్ టీములకు లాటరీ ద్వారా డ్రా తీయడం జరిగిందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. చదువుతోపాటు ఆటలు కూడా ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల వైపు ప్రోత్సహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాజులపల్లి సర్పంచ్ అప్పవారి శ్రీనివాస్, స్థానిక ఎంపీటీసీ గన్నమనేని లక్ష్మీ మోహన్ రావు, దొమ్మాట ఉప సర్పంచ్ ఈదన్నగారి సింహాచలం, వార్డు సభ్యులు కనకయ్య నర్సింలు, ఏఈఓ సంతోష్ కుమార్, వివిధ గ్రామాల క్రికెట్ టీం కెప్టెన్లు గ్రామ యువకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలలోని గొడుగుపల్లి గ్రామంలో బాధితులను ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, రాయపోల్ జెడ్పీటీసీ లింగయ్య పల్లి యాదగిరిలు శనివారం పరామర్శించారు. నల్ల హేమలత సిద్ధిరాములు కూతురు భవానీ వివాహానికి పుస్తెమట్టెలను అందజేశారు. అదే మాదిరిగా గ్రామంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన చందా శంకరయ్య కుమ్మరి కిష్టయ్య, వంగ సాయి, ముబారస్‌పూర్ పంజా వెంకటయ్యల కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధితులను పరామర్శించిన వారిలో రాయపోల్ జడ్పీటీసీ యాదగిరి, మండల యువజన అధ్యక్షుడు నర్రా రాజేందర్, నల్ల ఆంజనేయులు, గ్రామ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, చింటూ, ఆత్మ కమిటీ డైరెక్టర్ సుదర్శన్, జగపతి రెడ్డి, సల్ల స్వామి, వార్డ్ సభ్యుడు నల్ల శ్రీను, నరేష్, స్వామి, శ్రీనివాస్ రెడ్డి, రాజు, గొల్ల శ్రీనివాస్, దోమల పీటర్, స్వామి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వృథా ఖర్చులు తగ్గించుకోవాలి

- అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్
- లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్



నవతెలంగాణ-సిద్దిపేట

మనం వృథా ఖర్చులు తగ్గించుకొని, పొదుపు చేసుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ సత్యజిత్‌లు సూచించారు. శనివారం కోమటి చెరువు రూబీ నెక్లెస్ రోడ్‌లో ఆర్.బి.ఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు 2023, లీడ్ బ్యాంకు , యూనియన్ బ్యాంకు అఫ్ ఇండియా ఆధ్వర్యంలో 2 కి.మి వాల్ కు థాన్ నిర్వహించారు. ఏసీపీ దేవారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ వాల్ కు థాన్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్‌బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఈ నెల 13 నుంచి 17వ తేది వరకు జిల్లా లోని అన్ని బ్యాంకుల ద్వారా, ఆర్థిక అక్షరాస్యత క్యాంపులు వివిధ గ్రామ పంచాయతీ, మునిసిపల్ ప్రాంతాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మనం బ్యాంకు ద్వారా రుణాలను నిముషాల వ్యవధిలో పొందవచ్చునని, సైబర్ నేరగాళ్ళ నుంచి మనం తప్పించు కోవాలంటే మనం బ్యాంకు ఓటీపీలు, ఇతర లింక్‌లు, ఫ్రీగా వచ్చే డబ్బులకు ఆశ పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆర్థిక మోసాలకు గురైన వారు 1930, 14448 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు మేనేజర్లు , పోలీస్ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, పెన్షనర్లు, బ్యాంకు కస్టమర్లు, జిల్లా అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అథ్లెటిక్స్ పాల్గొన్నారు.

దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే పీహెచ్‌డీనా

- అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే రసమయి చేసిన వాఖ్యలపై కవ్వంపల్లి ధ్వజం
- సీఎం మెప్పుకోసం నియోజకవర్గ ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరోపణ
- నాలా కబ్జా చేసి ఇల్లు నిర్మించుకున్నవారిపై చర్యలేవి..?
- దళితుల భూములను ప్రభుత్వానికి దారాదత్తం చేశాడని అగ్రహం



నవతెలంగాణ-బెజ్జంకి

దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడమే పీహెచ్‌డీనా అని ఎమ్మెల్యే రసమయి బాలకిష్టపై కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ నియోజకవర్గ ఇంచార్జి కవ్వంపల్లి సత్యనారాయణ ధ్వజమెత్తారు. అసెంబ్లీ వేదికగా నియోజకవర్గంలోని దళితులకు సుమారు 1200 ఎకరాల భూపంపిణీ చేశామని సీఎం కేసీఆర్ మెప్పుకోసం దళితుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టడ సరైంది కాదన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని అభివృద్ధికి ఎమ్మెల్యే రసమయి చూపుతున్న ప్రోసిడింగులన్ని అబద్ధాలేనని..దానికి నిదర్శనం గన్నేరువరం మండలంలోని గుండ్లపల్లి నుంచి పోత్తూర్ వరకు రోడ్డు నిర్మాణంలో జాప్యమేనన్నారు. నియోజకవర్గంలోని అయా మండలాల్లోని దళితులకు పంపిణీ చేసింది సుమారు 286 ఎకరాలు మాత్రమేనన్నారు. గుండారంలోని వ్యవసాయ క్షేత్రం, పౌల్ట్రీఫాం, క్రషర్ నిర్వహణతో పాటు తన అనుచరులకు కట్టబెట్టిన దళితుల, ప్రభుత్వ భూములతో కలిపి సుమారు 1200 ఎకరాల భూపంపిణీ చేశామని వాఖ్యలు చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం బోర్డులు మాత్రమే మారాయని వాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రసమయి నియోజకవర్గంలో అభివృద్ధేమి జరగలేదన్నారు. ప్రభుత్వం అమలు చేసిన ప్రకృతి వనం, డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలకు దళితుల భూములను ప్రభుత్వానికి దారాధత్తం చేశాడని అగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి మోసపోకుండా పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. నియోవర్గంలో ప్రశ్నించిన సుమారు 93 మంది దళిత యువకులపై రౌడీ షీటర్ కేసులు నమోదు చేయించిన ఘనత ఎమ్మెల్యే రసమయిదేనని జిల్లా అధికార ప్రతినిధి సంపత్ అగ్రహం వ్యక్తం చేశారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, బోనగిరి రాజేందర్, శానగోండ శ్రవణ్, మంకాల ప్రవీణ్, జహీంగీర్, నాగారాజు, దోనే వెంకటేశ్వర్ రావు, మానాల రవి, ఉపేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి జన్మదిన వేడుకలు





నవతెలంగాణ-మద్దూరు

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి జన్మదిన వేడుకలను మద్దూరు మండల కేంద్రంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఇర్రి రాజిరెడ్డి, సర్పంచులు కంటారెడ్డి జనార్ధన్ రెడ్డి, ఉట్ల రవీందర్ రెడ్డి, జీడికంటి సుదర్శన్, గంగి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఎంపిటిసి గుజ్జుక సమ్మయ్య, గాగిల్లాపూర్ ఉపసర్పంచ్ మేక మాధవి గోపాల్, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ చెట్కూరి తిరుపతి, మాజీ ఎంపీటీసీ బూరుగు నరసింహులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

జనగామ శాసనసభ్యులు ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప-శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో మార్కెట్ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్ రెడ్డి కేక్‌లను కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా పెద్ద చెరువు వద్ద మొక్కలు నాటారు. అనంతరం మార్కెట్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సుమారు 50 మంది రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పుర్మ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, ఆడెపు నరేందర్, పచ్చిమడ్ల సతీష్, కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ కందుకూరి సిద్దిలింగం గుప్తా, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, నాయకులు ఎం.బాలనర్సయ్య, ఎం.కిష్టయ్య, శివగారి అంజయ్య, రామగళ్ల బాబు, చింతల రవి, ఎల్లీషా, జిల్లా రాజేశం, మల్లిగారి నర్సింలు, టి.సదానందం, టి.వేణు, ఎర్రోళ్ల రామ చంద్రం, పాత రాము, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ, ఎఫ్డీసీ చైర్మెన్





నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ ఉపసర్పంచ్ మొర్సు భారతమ్మ-సత్యనారాయణ రెడ్డిల చిన్న కుమారుడు బీఆర్ఎస్ యూత్ విభాగం జిల్లా నాయకులు మొర్సు శ్రీధర్ రెడ్డి వివాహం తూంకుంటలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హల్ శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకలకు ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి, ఎఫ్డీసీ చైర్మెన్ మండల ప్రజాప్రతినిధులు వేర్వేరుగా హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. వివాహానికి హజరైన వారిలో బీఆర్ఎస్ పార్టీ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబుయాదవ్, పీఆర్‌టీయూ మర్కుక్ మండలాధ్యక్షులు ఎస్.రామకృష్ణ రెడ్డి, జిల్లా నాయకులు ఎస్.లక్ష్మీ నారాయణ, మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,గడ్డం ప్రసాద్, ఆత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, నాయకులు తుమ్మ కనకయ్య, కానుగంటి రాజిరెడ్డి, మెతుకు శ్రీరాములు, మొండి బిక్షపతి, చిన్ని కృష్ణ,మాదరి బాలనర్సయ్య, కె.సాయిరెడ్డి, ఇప్పగూడెం కర్ణాకర్ రెడ్డి, అజయ్ పటేల్, పాపోల్ల రాజు, కర్రోళ్ల నవీన్, తుమ్మల ప్రవీణ్, మేర కృష్ణ, బి.మల్లేష్, ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యే కృషితోనే బీడు భూములు సస్యశ్యామలం

- ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్



నవతెలంగాణ-చేర్యాల

పారే నది జలాలను తిరిగి మళ్లించి నూతన ప్రాజెక్టుల ద్వారా రైతులకు సాగునీరు అందించిన భగీరథుడు సీఎం కేసీఆర్ అయితే ఆ నీటిని జనగామ నియోజకవర్గంలోని ప్రతి చెరువు, కుంటలలో గోదావరి జలాలతో నింపి బీడు భూములను సస్యశ్యామలం చేసిన ఘనత ఎమ్మెల్యే ముత్తిరెడ్డికి దక్కుతుందని చేర్యాల ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి ఎంపీపీ, ఎంపీటీసీలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తాండ్ర నవీన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బాలరాజు, చిట్యాల ఎంపీటీసీ మిట్టపల్లి సులోచన- శ్రీనివాస్ రెడ్డి, దొమ్మాట ఎంపీటీసీ వినోద-సుక్కారెడ్డి, బీఆర్ఎస్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు ఆకుల రాజేష్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పెంబర్ల రాజశేఖర్, టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, మండల మహిళా అధ్యక్షురాలు మీస పార్వతి, పోతి రెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రం, కడవేరుగు అధ్యక్షులు సిద్ధప్ప, యూత్ నాయకులు సాగర్, సంపత్,స్వామి, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో ఇంటింటా వెలుగులు



- చేబర్తిలో కళ్ల అద్దాల పంపిణీ

నవతెలంగాణ-మర్కుక్

కంటి వెలుగుతో ఇంటింటా వెలుగులు నిండాయని మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు అన్నారు. శనివారం మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో 32 మందికి కళ్ల అద్దాలను డా.ఎం.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ ఎర్రబాగు అశోక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేబర్తి గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని 6 రోజులు పాటు నిర్వహించగా 950 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఇందులోని దగ్గరి చూపు అద్దాలను 126 మందికి వెంటనే పంపిణీ చేశామన్నారు. ఇంకా 121 మందికి ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. సంపూర్ణ అంధత్వ నివారణనే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్ బిపాషాబేగం, ఆశావర్కర్లు లత, ధనలక్ష్మి, నాయకులు బబ్బూరి నర్సింలు గౌడ్, కొంతం గణేష్, తదితరులున్నారు.

మూషిక జింకలను అడవిలోకి వదిలిన అధికారులు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా అటవీ అధికారి కే శ్రీనివాస్ ఆదేశానుసారం సిద్దిపేట తేజోవనం ఆక్సిజన్ పార్కులో ఉన్న మూషిక జింకలను ఎన్ క్లోజర్ నుంచి సహజసిద్ధ అడవిలోనికి వదిలివేశామని సిద్దిపేట అటవీ క్షేత్ర అధికారి ఇక్రముద్దీన్ తెలిపారు. గత సెప్టెంబర్‌లో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా ఎన్ క్లోజర్‌లోకి వదిలిన మూషిక జింకలు ఇక్కడి వాతావరణానికి అలవాటు పడ్డాయని అన్నారు. అనంతరం వాటిని సహజసిద్ధ అడవిలోకి వదిలామని తెలిపారు. మరొక ఎనిమిది హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కు నుంచి తీసుకొని వచ్చిన మూషిక జింకలను ఎన్ క్లోజర్‌లో ఉంచామని, అవి కూడా ఇక్కడి వాతావరణానికి అలవాటు పడ్డ తర్వాత సహజ సిద్ధ అడవిలోకి వదలడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఉప అటవీ క్షేత్రాధికారి లింగమూర్తి, అటవీ బీట్ అధికారి రవి కిరణ్, అటవీ సెక్షన్ అధికారి బుచ్చయ్య పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట మండలంలోని బెక్కల్ గ్రామానికి చెందిన ఎర్ర చిన్న లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని సర్పంచ్ కూకట్ల బాలరాజు యాదవ్ శనివారం పరామర్శించి మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఎవరు మృతి చెందిన తాను సర్పంచ్‌గా గెలిచినప్పటి నుంచి ఇప్పటివరకు మృతుల కుటుంబాలకు తనకు తోచినంత ఆర్థిక సాయం చేసున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి బాలయ్య , వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ క్విజ్ ఛాంపియన్‌లో శ్రీ శుభోదయం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్ క్లబ్స్ సౌత్ ఇండియా స్థాయిలో నిర్వహించిన సైన్స్ క్విజ్ ఛాంపియన్ 2022-23 లో పట్టణానికి చెందిన శ్రీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానంలో నిలిచారని అలయన్స్ క్లబ్ తెలంగాణ కోఆర్డినేటర్ ఆత్మ రాములు తెలిపారు. ఐదు రాష్ట్రాల నుంచి విద్యార్థులు ఆన్‌లైన్‌లో సైన్స్ క్విజ్ ప్రోగ్రాంలో పాల్గొన్నారని, సీనియర్ విభాగంలో సిద్దిపేట విద్యార్థులు జాహ్నవి, ప్రిన్స్ కుమార్ ద్వితీయ స్థానంలో విజేతలుగా నిలిచారని తెలిపారు. విద్యార్థులను, పాఠశాల ప్రిన్సిపల్ సుజాతను ఆయన అభినందించారు.

బాధితుడికి అండగా నిలిచిన చెలిమి ఫౌండేషన్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

నిరుపేదలకు మేమున్నామంటూ చెలిమి ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రం తులసి దాస్ అన్నారు. శనివారంగజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు కు చెందిన కాటు శివలక్ష్మీ కుటుంబానికి చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుకు చెందిన కాటు శివ లక్ష్మీ భర్త యాదగిరి గుండెపోటుతో మృతి చెందగా, వారి కుటుంబానికి రూ 10 వేలు విలువ చేసే నిత్యావసరాలు సరుకులు, నగదు అందజేసేమన్నారు. అంతేకాకుండా చెలిమి ఫౌండేషన్ 43వ కార్యక్రమం ను గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి దొంతుల ఆనంద్, సభ్యులు గుంటుకు శ్రీనివాస్, నాగపురి రమేశ్, టెంట్ హౌస్ మెతుకు నర్సింలు, పెద్దూరి శ్రీనివాస్, ఎక్కలదేవి కనకరాజు, గంగిశెట్టి రమేశ్, మంగళంపల్లి సత్యనారాయణ, భువనగిరి రవీందర్, లస్కరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రజాగోస బీజేపీ భరోసా సమావేశాలు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలంలోని తిమ్మాయపల్లి, నర్మెట, మగ్దుంపూర్ గ్రామాల్లో ప్రజా గోస- బీజేపీ భరోసాలో భాగంగా శక్తి కేంద్రాల్లో కార్నర్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు బీజేపీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు, కేసీఆర్ చేసిన మోసాలు, ఇచ్చిన వాగ్దానాలు, రుణమాఫీ, దళితబంధు, డబుల్ బెడ్రూమ్, ఇంటికో ఉద్యోగం వంటి మోసాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బెదురు కుమారస్వామి, అసెంబ్లీ కన్వీనర్ జలిగామ ఉపేందర్ రావు, నాయకులు వాసర యదమల్లు, పేరాలా తిరుపతి రావు, చల్లారం రమేష్ రెడ్డి, చిక్కుడు శ్రీనివాస్, వెంకట్రామిరెడ్డి, ప్రవీణ్, శేఖర్, స్వామి, రాజలింగం, సతీష్, కృష్ణమాచారి, తిరుపతి, రవి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



నవతెలంగాణ-పటాన్‌చెరు

టిప్పర్ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తా బాలాజీ ఎలక్ట్రికల్స్ యూటర్న్ వద్ద శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో చిరంజీవి(25) అనే గుర్తు తెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా.. పటాన్‌చెరు వైపు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్న టిప్పర్ ఢీకొనగా రెండు కాళ్లు విరిగి బలమైన గాయాలు తగిలాయి. పోలీసులు 108 అంబులెన్స్‌లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని పూర్తి వివరాలు తెలియరాలేదని.. ఎవరైనా గుర్తు పడితే పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాలు జారి పడి వృద్ధుడు మృతి



ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయిని (ఆకుల) మహేష్ తండ్రి ఆకుల గాలయ్య (72) ఉదయం స్నానం చేస్తున్న క్రమంలో అకస్మాత్తుగా కాలు జారి పడి పోయి తలకు బలమైన దెబ్బతగలడంతో అక్కడి అక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు దేవి రవీందర్, బీఆర్ఎస్ మర్కుక్ మండలాధ్యక్షులు మర్కుక్ కర్ణాకర్ రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్‌లు పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మర్కుక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,గడ్డం ప్రసాద్, ఆత్మ కమిటి డైరెక్టర్ యావగారి సంతోష్ రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బబ్బూరి రాందాస్ గౌడ్, కటకం ప్రవీణ్ చారి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు అజయ్ రెడ్డి, కె.సాయిరెడ్డి, పాపోల్ల రాజు, కర్రోల్ల నవీన్, తుమ్మల ప్రవీణ్, బి.మల్లేష్, ప్రవీణ్ రెడ్డి, తదితరులున్నారు.

చెరువులో కాలుజారి వ్యక్తి మృతి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

దశదిన కర్మ కార్యక్రమంలో కాలకృత్యాలకు వెళ్లిన వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో కాలుజారి పడి మృతి చెందాడు. ఈ ఘటన సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్పూర్ గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం గంభీర్పూర్ గ్రామానికి చెందిన మిద్దె నరేష్ (36) గ్రామంలో ఇటీవల చనిపోయిన బంధువు దశదినకర్మ సందర్భంగా గ్రామ పెద్ద చెరువులో స్నానానికి చెరువులోకి వెళ్లాడు చెరువులో ప్రమాదవశాత్తు కాలుజారి నీట మునిగి నరేష్ మృతి చెందాడు. మృతుని భార్య కవిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట : మృతుని కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పరా మర్శించారు. మండలంలోని చందపూర్ గ్రామానికి చెందిన బెజగామ పోచయ్య కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గాంధారి నరేందర్ రెడ్డి, కొంగరి నర్సింలు, టీపీసీసీ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, నాయకులు కిష్టయ్య, ధర్మయ్య, నరసయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు నివారించాలి

నవతెలంగాణ-చిన్నకోడూరు : విద్యుత్ కోతలు నివారించి, నిరంతర విద్యుత్ అందించాలని ఏఐకేఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతిరెడ్డి అన్నారు. విద్యుత్ కోతలు నివారించాలని శనివారం చిన్నకోడూరు ఏఇ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చిన్నకోడూరు మండలంలో విద్యుత్ కోతలు అధికమైతున్నాయని, దాంతో ఆరుతడి పంటలు, పొలాలు ఎండిపోతున్నాయన్నారు. విద్యుత్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో రైతులకు తెలియడం లేదన్నారు. యాసంగి పంటలు పూర్తి అయ్యేదాకా విద్యుత్తును నిరంతరం సరఫరా చేయాలని కోరారు.

20న 10వ తరగతి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్

నవతెలంగాణ-సిద్దిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి టాలెంట్ టెస్ట్ ఈ నెల 20 న నిర్వహిస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రెడ్డమైన అరవింద్ తెలిపారు. శనివారం ఎస్ఎఫ్ఐ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై అనునిత్యం ఉద్యమిస్తూ ముందుకు వెళ్తున్న సంఘం ఎస్ఎఫ్ఐ అని తెలిపారు. విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడం కోసం మండల, జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులలో పరీ



క్షల పట్ల ఉన్న భయందోళనను పోగొట్టి, విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందన్నారు. ఈ పరీక్షలలో ప్రతిభ కనబరిచిన జిల్లా వ్యాప్తంగా టాప్ టెన్‌లో నిలిచిన వారికి, మండలానికి ముగ్గురుకి బహుమతులు అందిస్తామన్నారు. ప్రముఖులతో నూతన సిలబస్ ఆధారంగా రూపొందించిన ప్రశ్నపత్రం, 100 మార్కులతో అన్ని సబ్జెక్టులలో మల్టిపుల్ ఛాయిస్ రూపంలో, ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో ఉంటుందన్నారు. టాలెంట్ టెస్ట్ లో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 9533687400ను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్రోల్ల నవీన్, నాయకులు రాఘవ, విజయ్ తేజ, వంశీ, భరత్, నరేష్ పాల్గొన్నారు.

సీఎం క్షేత్రస్థాయిలో తిరిగి రైతు సమస్యలు తెలుసుకోవాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ, తాళ్లపల్లి యాదగిరి

నవతెలంగాణ-మిరుదొడ్డి

మాటలు చెప్పే ముఖ్యమంత్రి కేసీఆర్ క్షేత్రస్థాయిలో తిరిగి రైతు సమస్యలు తెలుసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు కృష్ణ, తాళ్లపల్లి యాదగిరి, సీనియర్ నాయకుడు భానులు అన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పడం సిగ్గుచేటన్నారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి వద్ద బిజెపి నాయకులు రాస్తారోకో నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉందన్నారు. రోజుకు 9:00 కూడా విద్యుత్ సరఫరా వ్యవసాయానికి అందడం లేదని, ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయకపోవడంతో రైతుల పంట పొలాలు ఎండు ముఖం పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులను పోలీసులు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపచేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యాదగిరి, అశోక్, కన్నయ్య పలువురు పాల్గొన్నారు.

15న గజ్వేల్‌లో అనాధ పిల్లల హరిగోస దీక్ష



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని హరిత హొటల్ వద్ద ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనాద పిల్లలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఈ నెల 15న గజ్వేల్‌లో అనాద పిల్లల హరిగోస దీక్ష చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ దీక్షకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. జిల్లాలోని ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లాలోని అనాద పిల్లలను దీక్ష వద్దకు తరలించి అనాద పిల్లల ఆవేదనను వ్యక్తం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి. ఇంచార్జిలు మళ్ళిగారి యాదగిరి మాదిగ, లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, పొట్టోల్ల వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ ముంద్రతి కృష్ణ మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ సిద్దిపేట నియోకవర్గ ఇంచార్జి పర్శరాములు, గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి సుంచూ రమేష్, సీనియర్ నాయకులు మైస రాములు, మల్కాగల్ల రమేష్, ముక్కపాల్లి రాజు, పోతగల్ల లింగం తదితులున్నారు.

పీహెచ్‌సీలకు మహర్దశ



- పీహెచ్‌సీలకు నిధుల మంజూరు
- ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాక నియోజకవర్గంలోని పలు మండలంలోని పీహెచ్‌సీలకు రూ.5.35 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర మౌలిక వసతుల సంస్థ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ నుంచి నిధులు మంజూరైనట్లు ఆయన వెల్లడించారు. జిల్లా పాలనాధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన వెల్లడించారు.. నియోజకవర్గంలోని దుబ్బాక మండలం రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతుల కోసం రూ. 10 లక్షలు, దౌల్తాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.22 లక్షలు. రూ. 29 లక్షలతో తొగుట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు కేటాయించి నట్లు ఆయన పేర్కొన్నారు. దీనితో పాటుగా దౌల్తాబాద్ మండలం ఇందుప్రియల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు రూ. 38 లక్షలు, రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతులకు రూ.39 లక్షలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతుల కల్పన, మరమ్మతులు చేపట్టాలని కోరారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. నిధుల మంజూరు చేసిన ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

రామకోటి రామరాకు ఘన సన్మానం

నవతెలంగాణ-గజ్వేల్ : కళారత్న రాష్ట్రస్థాయి అవార్డు వచ్చిన శుభ సందర్భంగా శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం గ్రామం రేణుకా ఎల్లమ్మ దేవాలయం ప్రాంగణంలో వంగపల్లి అంజయ్య గురుస్వామి రామకోటి రామరాజును జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంజయ్య గురుస్వామి మాట్లాడుతూ రామకోటి రామరాజు రకరకాలుగా చిత్రాలు చిత్రించడంలో అతనికి అతనే సాటి అన్నారు. దేశ నాయకుల నుంచి మొదలుకొని భగవంతుని చిత్రాలు చిత్రించి వేలాది మంది అభిమానాన్ని పొందడం చాలా గొప్ప విషయమన్నారు. నేడు రాష్ట్ర స్థాయి అవార్డు పొందడమే కాదు, మరెంతో ఉన్నత శిఖరాలను ఎదగాలని కోరారు. భగవంతుని చిత్రాలే కాకుండా భగవన్నామాన్ని కూడా లక్షలాది మంది భక్తులతో రామ నామాన్ని పలికించడం లికింపజేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసి ఎడ్ల ఉగున రాంరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాయితి కొండల్ రెడ్డి, చింతపండు బీమయ్య, కాచారం గ్రామస్తులు పాల్గొన్నారు.



హాఫ్ మారథాన్ రన్ విజయవంతం చేయాలి

అడిషనల్ డిసిపి సందెపోగు మహేందర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్ : హుస్నాబాద్ పట్టణంలో హుస్నాబాద్ పోలీస్ శాఖ, హుస్నాబాద్ రన్నర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో చేపట్టే హాఫ్ మారథాన్‌లో ఉత్సాహవంతులు పాల్గొని విజయవంతం చేయాలని అడిషనల్ డీసీపీ సందెపోగు మహేందర్ అన్నారు. శనివారం హుస్నాబాద్‌లోని హాఫ్ మారథన్ ఏర్పాట్లను పరిశీలించారు. హాఫ్ మారథాన్ ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన ఏర్పాట్లపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట ట్రాఫిక్ ఏసీపీ ఫణిందర్, హుస్నాబాద్ ఏసీపీ వాసాల సతీష్, జెడ్పీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, హుస్నాబాద్ సీఐ ఎర్రల కిరణ్, స్పెషల్ బ్రాంచ్ సీఐ రఘుపతి రెడ్డి, హుస్నాబాద్ ఎస్సై మహేష్, అక్కన్నపేట ఎస్సై వివేక్, హుస్నాబాద్ రన్నర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు సంపత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .